## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.10-03-2025** సోమవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 07-03-2025.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/132- ది.28-12-2024 శనివారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/133- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్యశాఖ నందు స్వచ్చత సర్వేక్షణ్-2020 కార్యక్రమములో భాగముగా వివిధ డివిజన్లలో శానిటేషను పని నిర్వహణ నిమిత్తము 150 పనివారలను కాంట్రాక్టు పద్ధతిపై నామినేషన్ ద్వారా రోజుకు రూ.400/- చెల్లించు పద్ధతి పై శ్రీమతి వై.రమాదేవి కాంట్రాక్టరు ద్వారా ఏడు రోజుల పాటు అనగా ది.04-01-2020 నుండి 10-01-2020 వరకు తీసుకొనుట జరిగినది. తదనుగుణముగా Rc.F1-101227/2020, Dt:09-01-2020 ద్వారా వర్క్ ఆర్డర్ కూడా ఇవ్వడము జరిగినది.

ఆ తదుపరి ఆఫీసు అవసరము దృష్ట్యా సదరు కాంట్రాక్టరు శ్రీమతి వై.రమాదేవి ద్వారా సదరు 150 పనివారలను మరియొక 21 రోజులపాటు అనగా ది.11-01-2020 నుండి 31-01-2020 వరకు కాంట్రాక్టు పద్ధతి కొనసాగించడం జరిగినది. మొత్తముగా సదరు కాంట్రాక్టరు శ్రీమతి వై.రమాదేవి 28 రోజుల పాటు అనగా 04-01-2020 నుండి 31-01-2020 వరకు వర్కర్ లను కాంట్రాక్టు పద్ధతిపై సప్లై చేయడం జరిగినది.

కావున, సదరు కాంట్రాక్టరు శ్రీమతి వై.రమాదేవి గారికి ది.04-01-2020 నుండి 31-01-2020 వరకు మొత్తము 28 రోజుల పాటు 150 పనివారులను కాంట్రాక్టు పద్ధతి పై స్వచ్చత సర్వేక్షణ్-2020 కార్యక్రమములో భాగముగా వివిధ డివిజన్లలో శానిటేషను పని నిర్వహణ నిమిత్తము సప్లై చేసినందుకుగాను వారికి రూ.16,80,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి చెల్లించుటకుగాను అలాగే ఈ విషయములో ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫై చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F1-101227/2020)
***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.105, తేది.28-12-2024 నందు వాయిదా వేయడమైనది)***

3/134- విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖ నందు స్వచ్చత సర్వేక్షన్-2020 కార్యక్రమములో భాగముగా వివిధ డివిజన్లలో శానిటేషను పని నిర్వహణ నిమిత్తము 150 పనివారలను కాంట్రాక్టు పద్ధతిపై నామినేషన్ ద్వారా రోజుకు రూ.400/- చెల్లించు పద్ధతి పై శ్రీమతి జి.ఉమ, కాంట్రాక్టరు ద్వారా ఏడు రోజుల పాటు అనగా ది.04-01-2020 నుండి 10-01-2020 వరకు తీసుకొనుట జరిగినది. తదనుగుణముగా Rc.F1-101226/2020, Dt:03-01-2020 ద్వారా వర్క్ ఆర్డర్ కూడా ఇవ్వడము జరిగినది.

ఆ తదుపరి ఆఫీసు అవసరము దృష్ట్యా సదరు కాంట్రాక్టరు శ్రీమతి జి.ఉమ ద్వారా సదరు 150 పనివారలను మరియొక 21 రోజులపాటు అనగా ది.11-01-2020 నుండి 31-01-2020 వరకు కాంట్రాక్టు పద్ధతి కొనసాగించడం జరిగినది. మొత్తముగా సదరు కాంట్రాక్టరు

శ్రీమతి జి.ఉమ 28 రోజుల పాటు అనగా 04-01-2020 నుండి 31-01-2020 వరకు వర్కర్ లను కాంట్రాక్టు పద్ధతిపై సప్లై చేయడం జరిగినది.

కావున, సదరు కాంట్రాక్టరు శ్రీమతి జి.ఉమ గారికి ది.04-01-2020 నుండి 31-01-2020 వరకు మొత్తము 28 రోజుల పాటు 150 పనివారలను కాంట్రాక్టు పద్ధతి పై స్వచ్ఛత సర్వేక్షణ్-2020 కార్యక్రమములో భాగముగా వివిధ డివిజన్లలో శానిటేషను పని నిర్వహణ నిమిత్తము సప్లై చేసినందుకుగాను వారికి రూ.16,80,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి చెల్లించుటకుగాను అలాగే ఈ విషయములో ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫై చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.F1-101226/2020)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.106, తేది.28-12-2024 నందు వాయిదా వేయడమైనది)***

4/135- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కృష్ణలంక, బాలాజీ నగర్ కర్మల భవనమును మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.16-11-2024న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.30-11-2024న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డ్ టెండర్లు నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | Sri G.Srinivasa Rao, S/o. G.Appa Rao | 3,13,325/- | 3,12,000/- | **3,17,000/-** | 78,331/- | హెచ్చు టెండరుదారుడు |
| 2 | Sri Battu Mallikarjuna Rao, S/o. B.Lakshmi Narayana | 3,13,325/- | 3,13,000/- | **3,16,000/-** | 78,331/- | 2వ టెండరుదారుడు |

శ్రీ జి.శ్రీనివాసరావు, S/o. జి.అప్పారావు, టెండరుదారుడు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తముగా రూ.3,17,000/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.3,675/-లు అదనముగా ఆఫర్ చేసియున్నారు.

కావున, పైన తెలిపిన విధముగా కృష్ణలంక, బాలాజీ నగర్ కర్మల భవనమునకు సంవత్సరమునకు రూ.3,17,000/-లు మరియు సంవత్సరపు అద్దెపై అమలులో వున్న GST @ 18% అనగా రూ.57,060/-లు వెరశి రూ.3,74,060/-లను శ్రీ జి.శ్రీనివాసరావు, S/o. జి.అప్పారావు, టెండరుదారుడు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-119959/2024 – E.No.74545)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.108, తేది.28-12-2024 నందు వాయిదా వేయడమైనది)***

5/136- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కృష్ణలంక, అమెరికన్ హాస్పిటల్ దగ్గరలో గల కర్మల భవనమును మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.16-11-2024న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.30-11-2024న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డ్ టెండర్ల నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | **రిమార్కులు** |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | Sri G.Srinivasa Rao, S/o. G.Appa Rao | 5,99,985/- | 6,02,500/- | **6,05,000/-** | 1,49,996/- | హెచ్చు టెండరుదారుడు |
| 2 | Sri Battu Mallikarjuna Rao, S/o. B.Lakshmi Narayana | 5,99,985/- | 6,03,000/- | **6,03,000/-** | 1,49,996/- | 2వ టెండరుదారుడు |

శ్రీ జి.శ్రీనివాసరావు, S/o. జి.అప్పారావు, టెండరుదారుడు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తముగా రూ.6,05,000/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.5,015/-లు అదనముగా ఆఫర్ చేసియున్నారు.

కావున, పైన తెలిపిన విధముగా కృష్ణలంక, అమెరికన్ హాస్పిటల్ దగ్గరలో గల కర్మల భవనమునకు సంవత్సరమునకు రూ.6,05,000/-లు మరియు సంవత్సరపు అద్దెపై అమలులో వున్న GST @ 18% అనగా రూ.1,08,900/-లు వెరశి రూ.7,13,900/-లను శ్రీ జి.శ్రీనివాసరావు, S/o. జి.అప్పారావు, టెండరుదారుడు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-119961/2024 – E.No.74548)
***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.109, తేది.28-12-2024 నందు వాయిదా వేయడమైనది)***

6/137- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 4 షెల్టర్ హోమ్స్ నిర్వహణను ఒక సంవత్సరమునకు అనగా 1) ఆదర్శ రూరల్ హెల్త్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ, హనుమాన్ పేట వారికి ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు 2) సుదర్శన్ సేవా సంస్థ, సితార సెంటర్ వారికి ది.09-03-2023 నుండి 08-03-2024 వరకు 3) రూట్స్ హెల్త్ ఫౌండేషన్, వెహికల్ డిపో వారికి ది.01-09-2023 నుండి 31-08-2024 వరకు 4) సంజన S.L.F, రాణిగారి తోట వారికి ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు ప్రభుత్వ GO.No.347, Date: 29-10-2018 నందు జారీచేసిన ఉత్తర్వులలో నిర్ణయించిన విధముగా Maintenance charges చెల్లించు ప్రాతిపదిక పై నిర్వహణను వారికి అప్పగించుటకు ఆమోదించిన స్థాయీ సంఘం వారి తీర్మానం నెం. SC/2022-23/207, తేది.18-03-2023 మరియు SC/2023-24/127, తేది.13-10-2023 లను చదవడమైనది.

సదరు తీర్మానముల ప్రకారము వారు ది.31-03-2024, 08-03-2024 మరియు 31-08-2024 వరకు నిర్వహణ చేసినారు. తదుపరి కాలమునకు నిర్వహణను అప్పగించుటకు, పేపర్ ప్రకటన ఇచ్చుటకు, భారత ఎన్నికల కమిషనర్ వారు పార్లమెంటు మరియు అసెంబ్లీ ఎన్నికల ప్రకటన నోటిఫికేషన్ జారీచేసిన కారణముగా మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్ (MCC) అమలులోనికి వచ్చియున్నందున పేపర్ ప్రకటన ఇచ్చుటకు వీలుపడనందున ఎన్నికల ప్రక్రియ మరియు MCC పూర్తి అయిన తదుపరి పేపర్ ప్రకటన ఇచ్చి 4 షెల్టర్ హోమ్స్ నిర్వహణను 1) శ్రీ సరస్వతి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, హనుమాన్ పేట, 2) ఇంటిగ్రేటెడ్ హ్యూమన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్, సితార సెంటర్, 3) రూట్స్ హెల్త్ ఫౌండేషన్, వెహికల్ డిపో 4) పూజిత మహిళా సొసైటీ ఆఫ్ సోషల్ డెవలప్మెంట్, రాణి గారి తోట వారికి అప్పగించుటకు తీర్మానించిన స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.2024-25/53, తేది.30-08-2024 ను చదవడమైనది.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నకారణంగా అత్యవసర దృష్ట్యా 1) ఆదర్శ రూరల్ హెల్త్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ, హనుమాన్ పేట 2) సుదర్శన్ సేవా సంస్థ, సితార సెంటర్ మరియు 3) రూట్స్ హెల్త్ ఫౌండేషన్, వెహికల్ డిపో, వారే షెల్టర్ హోమ్స్ నిర్వహణను కొనసాగించినందున వారికి ప్రభుత్వము నిర్దేశించిన విధముగా Maintenance charges చెల్లించవలసియున్నది. 4) సంజన S.L.F, రాణిగారి తోట వారు నిర్వహణ 01-09-2023 నుండి కొనసాగించియుండలేదు.

కావున షెల్టర్ హోమ్స్ నిర్వహణను సదరు కాలము అనగా 1) ది.01-04-2024 నుండి 15-09-2024 వరకు ఆదర్శ రూరల్ హెల్త్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ, హనుమాన్ పేట వారికి, 2) ది.09-03-2024 నుండి 15-09-2024 వరకు సుదర్శన్ సేవా సంస్థ, సితార సెంటర్ వారికి, మరియు 3) 01-09-2024 నుండి 15-09-2024 వరకు రూట్స్ హెల్త్ ఫౌండేషన్, వెహికల్ డిపో వారికి కొనసాగించిన చర్యను Ratify చేస్తూ ప్రభుత్వము వారి GO.No.347, Date 29-10-2018 నందు జారీచేసిన ఉత్తర్వుల ప్రకారము నిర్వహణ ఛార్జీలు చెల్లించుటకు ఆమోదము కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.
(Rc-U4-138078/2019)
***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.118, తేది.28-12-2024 నందు వాయిదా వేయడమైనది)***

7/138- విజయవాడ నగరపాలక సంస్థ **మెయిన్ ఆఫీసు రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశము** నందలి పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు ఇచ్చుటకుగాను ది.11-11-2024 టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును జారీచేసి, ది.12-11-2024న దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము ది.26-11-2024వ తేది సాయంత్రము 4.00 గం.లకు టెండరు కమిటీ ఆధ్వర్యములో ఎస్టేట్ విభాగము నందు బహిరంగ వేలము నిర్వహించడమైనది. టెండరు నందు పాల్గొనిన టెండరుదారులు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండర్ల నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ వివరములు ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

**విజయవాడ నగరపాలక సంస్థ మెయిన్ ఆఫీసు రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశము:**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | Malla Satyanarayana, S/o M.Pichayya | 2,25,709/- | **15,50,555/-** | 8,96,000/- | 56,500/- | సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన టెండరుదారుడు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 2 | Nemala Sanjeeva Rao, S/o N.Mahesh | 2,25,709/- | 7,00,000/- | **11,40,000/-** | 56,427/- | -- |
| 3 | Armaan Ahmed Shaik, S/o. Sk.Saleem | 2,25,709/- | 6,81,786/- | **11,39,000/-** | 56,427/- | -- |
| 4 | Pannuri Lingaiah, S/o P.Kotaiah | 2,25,709/- | 6,25,999/- | **10,21,000/-** | 56,430/- | -- |
| 5 | Gujjula Nagarjuna Reddy, S/o G.Anji Reddy | 2,25,709/- | 10,00,555/- | **10,20,000/-** | 56,500/- | -- |
| 6 | Gunaparthi Jagadeesh, S/o G.Ramu | 2,25,709/- | 2,99,999/- | **7,80,000/-** | 56,427/- | -- |
| 7 | Thoka Mallikarjuna Rao, S/o T.Kondala Rao | 2,25,709/- | **5,00,200/-** | -- | 56,427/- | -- |
| 8 | Kuppili Durga Rao, S/o K.Kanaka Rao | 2,25,709/- | **5,00,001/-** | -- | 56,427/- | -- |
| 9 | Shaik Nagulmeera, S/o Sk.Jani | 2,25,709/- | **3,28,545/-** | -- | 57,000/- | -- |
| 10 | Yalla Srinu, S/o Y.Ramana | 2,25,709/- | **4,55,000/-** | -- | 56,427/- | -- |
| 11 | Teegala Venkata Ratna Kiran, S/o T Subba Rao | 2,25,709/- | **3,90,000/-** | -- | 56,427/- | -- |
| 12 | Gutru Siva Prasad, S/o G.Nageswara Rao | 2,25,709/- | **3,60,000/-** | -- | 56,427/- | -- |
| 13 | Payala Venkata Durgarao, P.Ranga Rao | 2,25,709/- | **4,10,000/-** | -- | 56,427/- | -- |
| 14 | Vennam Ratnarao, S/o V.Venkatramayya, | 2,25,709/- | **3,15,000/-** | -- | 56,662/- | బహిరంగ వేలము నందు పాల్గొనియుండ లేదు. |

శ్రీ మల్ల సత్యనారాయణ, S/o యం.పిచ్చయ్య గారు సీల్డ్ టెండరు నందు రూ.15,50,555/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.13,24,846/-లు అదనముగా ఉన్నది. శ్రీ మల్ల సత్యనారాయణ గారు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము రూ.15,50,555/-లు ఆఫర్ చేసినందున, సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.3,87,639/- (రూ.1,29,213/- X 3 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ మరియు మిగిలిన తొమ్మిది (9) నెలల మొత్తము ను చెక్ (cheque) రూపములో 9 చెక్కులు (Advance Cheques) ముందుగానే ఇచ్చిన తదుపరి విజయవాడ నగరపాలక సంస్థ **మెయిన్ ఆఫీసు రోడ్ సైడ్ మార్జిన్స్ పార్కింగ్ ప్రదేశము** నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ మల్ల సత్యనారాయణ, S/o. యం.పిచ్చయ్య గారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-109856/2022 – E.No.8677)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.131, తేది.28-12-2024 నందు వాయిదా వేయడమైనది)***

8/139- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో మొత్తము 12 ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రములు కలవు. సదరు 12 ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రములలో 12 శాశ్వత ఆయుర్వేద వైద్యాధికారి పోస్టులు మంజూరు కాబడి ఉన్నవి. అందు ప్రస్తుతము సదరు ఇద్దరు (2) శాశ్వత ఆయుర్వేద వైద్యాధికారులు మరియు ఆరుగురు (6) కాంట్రాక్ట్ బేసిస్ పై విధులను నిర్వహించుచున్న వైద్యాధికారులు కలరు. మిగిలిన నాలుగు (4) ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రములందు

విధులను నిర్వహించుచున్న వైద్యాధికారులు ప్రభుత్వము వారి నిబంధనల మేరకు పదవీవిరమణ పొందిన కారణముగా ఖాళీలు ఏర్పడినవి. సదరు ఖాళీ ఏర్పడిన నాలుగు ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రముల వివరములు - 1. కొత్తపేట ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రము, 2. అజిత్ సింగ్ నగర్ ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రము, 3. కృష్ణలంక ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రము మరియు 4. దుర్గాపురం ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రము.

సదరు ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రముల ద్వారా సంబంధిత ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్యసేవలు అందించుటకు మరియు అవసరమైన మందులను కూడా విజయవాడ నగర పాలక సంస్థ తరుపున ప్రజలకు ఉచితముగా సరఫరా చేయుట జరుగుచున్నది. గత కొద్ది కాలముగా పైన తెలిపిన నాలుగు (4) ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రములలో వైద్యాధికారులు పదవీవిరమణ పొందిన కారణముగా ప్రాథమిక వైద్యసేవలు లేకపోవుట వలన స్థానికులకు ఇబ్బందిగా ఉన్నందున, సదరు నాలుగు (4) ఆయుర్వేద వైద్యాధికారి పోస్టులు సత్వరమే భర్తీ చేయవలసినదిగా స్థానిక ప్రజలు మరియు ప్రజా ప్రతినిధులు కోరియున్నారు.

కావున, సదరు ఖాళీగా ఉన్న నాలుగు (4) ఆయుర్వేద వైద్యాధికారి పోస్టులు 1. కొత్తపేట ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రము, 2. అజిత్ సింగ్ నగర్ ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రము, 3. కృష్ణలంక ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రము మరియు 4. దుర్గాపురం ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రములందు కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ పద్ధతిపై అమలులో ఉన్న నియమ నిబంధనలననుసరించి, ఒక సంవత్సరము కాలము పాటు నియామకము చేయుటకు గాను మరియు ఒక్కొక్కరికి ఒక నెలకు రూ.37,100/-లు వేతనములు చెల్లించు పద్ధతిపై మరియు అందుకు గాను సంవత్సరమునకు అగు ఖర్చు రూ.17,80,800/-లు మంజూరు చేయుటకు గాను, సదరు మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు గాను మరియు సదరు ఖాళీలను భర్తీ చేయుటకు ప్రభుత్వము వారి అనుమతి కోరుటకుగాను, గౌరవ స్థాయీ సంఘము వారిని ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్1-117310/2024)

9/140- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై వీధి కుక్కల సమస్య ఎక్కువుగా ఉండుట వలన నగర ప్రజల నుండి అనేక ఫిర్యాదులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఈ వీధి కుక్కల బెడదను నిర్మూలించేందుకు ప్రస్తుతం VMC లో ఒక వాహనము ఉండుటవలన చాలా సమయం పడుతున్నది. దీని వలన నగర ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు.

పైన పేర్కొన్న సమస్యకు ప్రధాన పరిష్కారం కొరకు ప్రభుత్వం వారి సూచనల ప్రకారము వీధి కుక్కల బెడదను నిర్మూలించేందుకు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కుక్కలను పట్టుకునే 3 వాహనాలను కొనుగోలు చేసేందుకు ఎగ్జిక్యూటివ్ అథారిటీ ప్రస్తుత అవసరాల ఆధారంగా అంచనాను సిద్ధం చేయాలని ఆదేశించినారు.

పై ఆదేశాల మేరకు పైన పేర్కొన్న కుక్కలను పట్టుకునే వాహనాల సరఫరా మరియు డెలివరీ కోసం అగు ఖర్చు అంచనా రూ.48.80 లక్షలు ప్రభుత్వ నిర్వహణ శాఖ అయిన APS ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ LTD., విజయవాడ సమర్పించిన ప్రతిపాదన ఆధారంగా తయారుచేయడమైనది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లపై వీధి కుక్కల బెడదను నిర్మూలించేందుకు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కుక్కలను పట్టుకునే 3 వాహనాల సరఫరా మరియు డెలివరీ కొరకు టెండర్ పిలుచుటకు తయారు చేసిన అంచనా మొత్తము రూ.48.80 లక్షలకు పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గాను మరియు 'e' ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు అనుమతిని కోరుతూ స్థాయీ సంఘం వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(ఆర్.సి.వి1-119556/24)

10/141- విజయవాడ నగరపాలక సంస్థ వాహనముల డిపో యందు శ్రీకర్నాటి ఏడుకొండలు, APCOS ID:105256151 అవుట్ సోర్సింగ్ డ్రైవర్ గా పనిచేస్తూ ది.01-09-2024 తేదిన అనారోగ్య కారణముగా మరణించినారు.

కావున శ్రీమతి కర్నాటి నాగమణి, W/o. శ్రీ. కర్నాటి ఏడుకొండలు గారికి ప్రభుత్వం వారి ఉత్తర్వులు ప్రకారం ఎక్స్ గ్రేషియా క్రింద రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు) కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు స్థాయీ సంఘం వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.వి1-118060/2024)

11/142- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపోయందు శ్రీ. చింతలపూడి విజయ కుమార్, APCOS CFMS ID: 1008666564 అవుట్ సోర్సింగ్ డ్రైవర్ గా పనిచేస్తూ ది.03-06-2024 తేదిన తనంతట తానే రోడ్డుపై పడి సాధారణ మరణము చెందారు.

సదరు శ్రీమతి చింతలపూడి లక్ష్మీ దుర్గ సౌజన్య, W/o. శ్రీ. చింతలపూడి విజయ కుమార్ గారికి ప్రభుత్వం వారి ఉత్తర్వులు ప్రకారం ఎక్స్ గ్రేషియా క్రింద రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు) కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు తగు నిర్ణయం చేయవలసినదిగా స్థాయీ సంఘం వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.వి1-110780/2024)

12/143- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపోయందు శ్రీ. గుర్రం శివహరికృష్ణ, APCOS ID: 105140632 అవుట్ సోర్సింగ్ డ్రైవర్ గా పనిచేస్తూ ది.21-01-2022 తేదిన న అనారోగ్య కారణముగా మరణించినారు.

సదరు శ్రీమతి గుర్రం.లలిత, W/o. శ్రీ. గుర్రం శివహరికృష్ణ గారికి ప్రభుత్వం వారి ఉత్తర్వులు ప్రకారం ఎక్స్ గ్రేషియా క్రింద రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు) కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు తగు నిర్ణయం చేయవలసినదిగా స్థాయీ సంఘం వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.వి1-119835/2024)

13/144- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, తేది.23.01.2023 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్టుమెంటు వారి U.O. నోటు Rc.E.O.A.No.22/2018, తేది.06-10-2023 & 12-07-2024 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో ఇంజనీరింగ్ విభాగము నందు పరిపాలనా అవసరము దృష్ట్యా 2023-2024 & 2024-2025 సంవత్సరంలో (01-10-2023 to 28-06-2024) వరకు రూ.5.00 లక్షల లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 226 అత్యవసర పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో ఇంజనీరింగ్ విభాగము నందు 01-10-2023 to 28-06-2024 వరకు పరిపాలనా అవసరము దృష్ట్యా నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 226 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ ఆమోదము కొరకు ఉంచటమైనది.
(ఆర్.సి.వి1-117210/2024)

14/145- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో గతములో 22 అర్బన్ హెల్త్ సెంటర్లు కలవు. వాటిలో విధులు నిర్వహించుటకుగాను 16 ANM's ను పేపర్ నోటిఫికేషన్ ద్వారా కాంట్రాక్టు పద్ధతిపై ది.23-04-2002 నుండి నియమించడం జరిగినది. వారి వేతనములు VMC General Funds నుండి చెల్లించడం జరిగినది.

ఆ తదుపరి 2004 సంవత్సరం నుండి UNAID ప్రాజెక్ట్ క్రింద సదరు 22 అర్బన్ హెల్త్ సెంటర్లను వాటి నిర్వహణ మరియు ANM's వేతనముల చెల్లింపు బాధ్యతలను NGOలకు అప్పగించడం జరిగినది. UNAID ప్రాజెక్ట్ రూల్స్ ప్రకారము వేతనములను VMC General Funds నుండి NGOల ఖాతాకు చెల్లింపు చేయగా సదరు NGO వారు ANM's కు వేతనములను చెల్లించడం జరిగినది. ఆ UNAID ప్రాజెక్ట్ పూర్తి అగుటవలన గవర్నమెంట్ వారి ఉత్తర్వుల ప్రకారం 22 అర్బన్ హెల్త్ సెంటర్లలో 5 అర్బన్ హెల్త్ సెంటర్లను DM&HO, Krishna, Machilipatnam వారికి అప్పగించడం జరిగినది.

ఆ మిగిలిన 17 అర్బన్ హెల్త్ సెంటర్లను విజయవాడ నగర పాలక సంస్థ నిర్వహించడం జరిగినది. ప్రతి సంవత్సరం స్థాయీ సంఘము వారి అనుమతితో వీటిని కొనసాగించడం జరిగినది. సదరు 17 అర్బన్  హెల్త్ సెంటర్ల నిర్వహణ NGOల ద్వారా జరిగినది. అందులో పని చేసిన మెడికల్ స్టాఫ్ వేతనములను NGOs ఖాతాకు చెల్లింపు చేయగా సదరు NGO వారు ANM's కు వేతనములను చెల్లించడం జరిగినది. ఈ పద్ధతి 24-07-2016 వరకు కొనసాగించడం జరిగినది.

ఆ తదుపరి గవర్నమెంట్ వారి ఉత్తర్వులు GO.Ms.No:43, Dt:03-04-2016 ప్రకారము మిగిలిన 17 అర్బన్ హెల్త్ సెంటర్ల మరియు వాటిలో పనిచేస్తున్నటువంటి 16 ANM's ను DM&HO, Krishna Machilipatnam వారికి అప్పగించడం జరిగినది. DM&HO, Krishna, Machilipatnam వారు సదరు 17 అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్వహణను APPOLO HEALTH SERVICES ద్వారా 25-07-2016 నుండి 30-09-2021 వరకు నిర్వహించి APPOLO HEALTH SERVICES వారితో కాంట్రాక్టు పుర్తియినందున ది.01-10-2021 నుండి 16 ANM లను విధులు నుండి నిలిపివేయబడినారు.

ఈ విధముగా విధులు నుండి నిలిపివేయబడిన వారిలో 12 మంది ANM's వారిని మరల విధులలోకి తిరిగి తీసుకొనవలసిందిగా the Commissioner, Family Welfare, Vaidhya Vidhana Parishad, Mangalagiri, the District Medical and Health Officer, Krishna District and the Commissioner, VMC వారిపై గౌరవ High Court of Andhra Pradesh నందు WP No: 24835/2022 గా  రిట్ పిటీషన్ దాఖలు చేసినారు.

అందుపై గౌరవ High Court of Andhra Pradesh వారు ది.01-09-2022న గల ఉత్తర్వులలో "సదరు పిటిషనర్లు దీర్ఘకాలము విధులు నిర్వహించినందున వారిని MULTI PURPOSE HEALTH WORKERS గా కొనసాగించవలసినదిగా ప్రతివాదులకు తెలియచేస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు". సదరు గౌరవ హైకోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి 12 మంది ANM లను విధులలోకి తీసుకొను విషయములో తగు చర్యలు తీసుకొనవలసిందిగా Commissioner, Family Welfare, Vaidhya Vidhana Parishad, Mangalagiri, వారిని కోరగా అందుపై Commissioner, Family Welfare, Vaidhya Vidhana Parishad, Mangalagiri వారు ది.12-01-2023 న గల వారి మెమో లో సదరు "12 మంది ANM's కు సంబంధించి Commissioner, VMC వారు Principal Employer అయినందున VMC వారే ఈ విషయములో తగు చర్యలు తీసుకొనవలసిందిగా తెలియజేసినారు.

సదరు 12 మంది ANM's గౌరవ High Court of Andhra Pradesh వారు ది.01-09-2022న గల ఉత్తర్వులననుసరించి ఎటువంటి చర్యలు తీసుకోనందున మరల గౌరవ High Court of Andhra Pradesh నందు VMC Commissioner పేరున CC No: 6087/2023 ద్వారా Contempt Petition దాఖలు చేసియున్నారు. సదరు కేసును గౌరవ High Court వారు మరల గౌరవ Single Judge వారికి 3 నెలల కాలములోపు ముగించవలసిందిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. ప్రస్తుతము ఈ కేసులో మరలా Single Judge ముందు గవర్నమెంట్ ప్లీడరు ద్వారా affidavit దాఖలు చేయడం జరిగినది.

ఇందుపై తెలియజేయునది ఏమనగా ఇంతకు పూర్వమే ఈ కేసులో గౌరవ Single Judge వారు ది.01-09-2022న గల ఉత్తర్వులలో "సదరు పిటీషనర్లు దీర్ఘకాలము విధులు నిర్వహించినందున వారిని MULTI PURPOSE HEALTH WORKERS గా కొనసాగించవలసినదిగా ప్రతివాదులకు తెలియచేస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు" మరియు లీగల్ ఒపీనియన్

ప్రకారము కేసు VMC వారికి అనుకూలముగా తీర్పు వచ్చు అవకాశము తక్కువ అయినందున మరియు పరిపాలనా సౌలభ్యము దృష్ట్యా సదరు 12 మంది ANM's ను తిరిగి విధుల్లోకి తీసుకొనవలసిన అవసరము ఉన్నది.

కావున, సదరు WP No:24835/2022 తేది: 01-09-2022 న జారీ చేయబడిన గౌరవ High Court of Andhra Pradesh వారి ఉత్తర్వులు అనుసరించి సదరు 12 మంది ANM's ను తిరిగి కాంట్రాక్టు పద్ధతి పై ఒక సంవత్సరం కాలము పాటు విధులలో కి తీసుకొనుటకుగాను మరియు వారిని విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రస్తుతమువున్న 3 Maternity Centres లోను మరియు 12 Ayurvedic Dispensaries లోను నియమించుటకు గాను మరియు వారికి గవర్నమెంట్ వారి ఉత్తర్వులు GO.Ms.No:64 HM&FW (G2), Dt: 11-05-2023 నందు మంజూరు చేసిన విధముగా నెలకి ఒక్కొక్కరికి రూ.23,339/-లు చెల్లించు పద్ధతిపై మరియు అందుకు అగు వ్యయము నెలకి రూ.2,80,068/-లు, సంవత్సరమునకు రూ.33,60,816/-లు మంజూరు చేయుటకుగాను సదరు ఖర్చును విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించు విషయములో తగు నిర్ణయము తీసుకొనుటకు గాను స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుతున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్1-121305/2024)

15/146- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A., తేది.15.3.97 ప్రకారం ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు నెం.83 M.A., తేది.15.3.97 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని నెం.44, ది.31-12-2020, మరియు G.O.Ms.No.198, ది.24-11-2020 ప్రకారము ఈ క్రింది షరతులకు లోబడి ఆస్తి పన్నును చెల్లించుట నుండి మాజీ సైనికోద్యోగులు/వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బంది చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ ఆధీనము: గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను:

(బి) ఒక భవనము/స్థలం మాత్రమే: మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/ సర్వీసులో వున్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే గృహము/ఆస్థి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహయింపుకు వర్తించును.

సర్కిల్-3 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటి పన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనముల నందు సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

| S.No. | Ward No. | Asst. No. | Name of Assessee | Tax Rs. |
|---|---|---|---|---|
| 1 | 12 | 1073255088 | పల్లప్రోలు సాంబశివరావు | **2,863** |
| 2 | 2A | 1073199218 | పాములపాటి విశ్వ మోహన్ S/o. P.S.R.కోటయ్య | **3,013** |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన G.O.Ms.No.198, dt.24-11-2020 & ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ No.44, dt.31-12-2020 లోని పేరా నెం.5 సెక్షన్ 202-A సబ్ సెక్షన్ 5 (ii) ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసులో వున్న వారి సొంత భవనములకు ఆస్థి పన్ను నుండి మినహయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయీ సంఘం వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.A12-118283/2020)

16/147- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న కృష్ణలంక 22వ డివిజన్ నందు ఉన్న గంగానమ్మ గుడి రోడ్డు బాగా పాడైపోయింది మరియు లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచిపోవుట వలన పాదచారులకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కావున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిమెంట్ రోడ్డు వేయటానికి అంచనాలు తయారు చేయడమైనది.

కావున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరియు సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSRను అనుసరించి రూ.44.80 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S.No. | Div. No. | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|---|
| 1 | 22 | Providing CC Road to Ganganamma Temple road from Service road to Ganganamma gudi in Krishnalanka 22nd Division. | 44.80 |
| | | **Total** | **44.80** |

పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.E4-100562/2024)

17/148- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధి లో వున్న అంబేద్కర్ భవమునకు మరి కొన్ని టాయిలెట్స్ అవసరం వుండటం చేత మరియు పాత టాయిలెట్స్ కి మరమత్తులు చేయకపోవడం వలన అక్కడికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున అంబేద్కర్ భవమునకు టాయిలెట్స్ నిర్మించడానికి మరియు ఆధునీకరించడానికి అంచనాలు తయారు చేయటమైనది.

కావున ప్రజల అవశ్యకత దృష్ట్యా మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పైన తెలిపిన అంబేద్కర్ భవమునకు టాయిలెట్స్ నిర్మించడానికి అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Construction of Toilets and Repairs to 1st floor existing toilets, alround Pavers at Ambedhkar Bhavan in yaram vari street, 2nd Division. | 20,68,000.00 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ. 20,68,000/- లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రియాంబులు స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.
(Rc.E4-100483/2025)

18/149- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో తూర్పు నియోజకవర్గము 14వ డివిజన్ లోని బందర్ రోడ్డు నుండి దర్శిపేట జంక్షన్ వరకు కృష్ణవేణి రోడ్ కు (తూర్పు వైపు) L&T డిపార్టుమెంటు వారు డ్రైనును నిర్మించి మధ్యలో ఆపియున్నారు. ఈ డ్రైను ప్రస్తుతం దర్శిపేట జంక్షన్ నుండి రాజరాజేశ్వరీ కళ్యాణ మండపం, నల్లూరి సత్యనారాయణ నగర్, మరియు అంబేద్కర్ నగర్ మీదుగా బందరు కాల్వలో కలుస్తున్నది. ఈ డ్రైను వెడల్పు తక్కువగా ఉండుట, శిధిలావస్థ పరిస్థితులలో వుండుట మరియు ఇళ్ల మధ్యలో నుండి ప్రవహించడం వలన ప్రవాహము సరిగా లేక ఈ డ్రైను ప్రవహించు పరిసరములలో నివసించు ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. ఈ డ్రైను వెడల్పు తక్కువగా ఉండుటవలన నిర్మలా కాన్వెంట్ రోడ్డు లో వర్షపు నీరు త్వరగా బందరు కాల్వలో కలువకుండా నిల్వ ఉండి పాదచారులకు మరియు వాహనముల రాకపోకలకు అంతరాయం కలుగుచున్నది.

ప్రజల ఇబ్బందులు తీర్చుటకు మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు KSR ZP పాఠశాల నుండి జెనరిక్ ఆధార్ మెడికల్ స్టోర్ వరకు (తూర్పు వైపు) 120 మీటర్ల డ్రైను నిర్మాణమునకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S.No. | Div. No. | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|---|
| 1 | 14 | Construction of RCC Drain in Krishnaveni Road E/S from KSR ZP School to Opp. Generic Aadhar Medical Store in 14th Division. | 47.70 |
| | | **Total** | **47.70** |

కావున పైన తెలిపిన పనికి అంచనా రూ.47,70,000/-లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రతిపాదనను స్థాయి సంఘం వారి ముందు ఉంచడమైనది.
(Rc. E4/121341/2024)

19/150- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో తూర్పు నియోజకవర్గము 14వ డివిజన్ లోని బందర్ రోడ్డు నుండి దర్శిపేట జంక్షన్ వరకు కృష్ణవేణి రోడ్ కు (తూర్పు వైపు) L&T డిపార్టుమెంటు వారు డ్రైనును నిర్మించి మధ్యలో ఆపియున్నారు. ఈ డ్రైను ప్రస్తుతం దర్శిపేట జంక్షన్ నుండి రాజరాజేశ్వరీ కళ్యాణ మండపం, నల్లూరి సత్యనారాయణ నగర్, మరియు అంబేద్కర్ నగర్ మీదుగా బందరు కాల్వలో కలుస్తున్నది. ఈ డ్రైను వెడల్పు తక్కువగా ఉండుట, శిధిలావస్థ పరిస్థితులలో వుండుట మరియు ఇళ్ల మధ్యలో నుండి ప్రవహించడం వలన ప్రవాహము సరిగా లేక ఈ డ్రైను ప్రవహించు పరిసరములలో నివసించు ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు . ఈ డ్రైను వెడల్పు తక్కువగా ఉండుటవలన నిర్మలా కాన్వెంట్ రోడ్డు లో వర్షపు నీరు త్వరగా బందరు కాల్వలో కలువకుండా నిల్వ ఉండి పాదచారులకు మరియు వాహనముల రాకపోకలకు అంతరాయం కలుగుచున్నది.

ప్రజల ఇబ్బందులు తీర్చుటకు మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు opp. జెనరిక్ ఆధార్ మెడికల్ స్టోర్ నుండి బందరు కాలువకు (తూర్పు వైపు) 110 meters డ్రైను నిర్మాణమునకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S.No. | Div. No. | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|---|
| 1 | 14 | Construction of RCC Drain in Krishnaveni Road E/S from Opp. Generic Aadhaar medical store to Bundar Canal near DP station in 14th Division. | 49.66 |
| | | **Total** | **49.66** |

కావున పైన తెలిపిన పనికి అంచనా రూ.49,66,000/- లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e–ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రతిపాదనను స్థాయీ సంఘం వారి ముందు ఉంచడమైనది.
(Rc. E4/121351/2024)

20/151- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధి లో వున్న 3వ డివిజన్ లోని కరెన్సీ నగర్ లోని పాతూరి వారి వీధి సమీప రోడ్ల కన్నా పల్లము గా వుండుట వలన వర్షాల సమయం లో నీరు నిలువ ఉండి పాదచారులు మరియు వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది కనుక ప్రస్తుతము ఉన్న రోడ్డును మెరుగుపరుచుటకు అంచనాలు తయారు చేయటమైనది.

కావున ప్రజల ఇబ్బందులు తీర్చుటకు మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పైన తెలిపిన 3వ డివిజన్ లోని కరెన్సీ నగర్ లోని పాతూరి వారి వీధికి తారు రోడ్డు వేయుటకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Providing BT Road with hot mix process to Pathuri Vari Veedhi in 3rd Division. | 26,67,000.00 |

కావున పైన తెలిపిన పనికి రూ.26,67,000/-లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రతిపాదనను స్థాయీ సంఘం వారి ముందు ఉంచడమైనది.
(Rc.E4/121293/2024)

21/152- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధి లో వున్న 3వ డివిజన్ లోని విజయలక్ష్మి కాలనీ లోని కాంట రోడ్డు సమీప రోడ్ల కన్నా పల్లము గా వుండుట వలన వర్షాల సమయంలో నీరు నిలువ ఉండి పాదచారులు మరియు వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది కనుక ప్రస్తుతము ఉన్న రోడ్డును మెరుగు పరుచుటకు అంచనాలు తయారు చేయటమైనది.

కావున ప్రజల ఇబ్బందులు తీర్చుటకు మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పైన తెలిపిన 3వ డివిజన్ లో విజయలక్ష్మి కాలనీ లోని కాంట రోడ్డుకు తారు రోడ్డు వేయుటకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Providing BT Road with hot mix process to Kanta Road in Vijaya Lakshmi Colony in 3rd Division. | 28,32,000.00 |

కావున పైన తెలిపిన పనికి రూ.28,32,000/-లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రతిపాదనను స్థాయీ సంఘం వారి ముందు ఉంచడమైనది.
(Rc.E4/121290/2024)

22/153- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధి లో వున్న 3వ డివిజన్ లోని ఆయుష్ హాస్పిటల్ పక్కన రోడ్డు సమీప రోడ్ల కన్నా పల్లము గా వుండుట వలన వర్షాల సమయం లో నీరు నిలువ ఉండి పాదచారులు మరియు వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది కనుక ప్రస్తుతము ఉన్న రోడ్డును మెరుగుపరుచుటకు అంచనాలు తయారు చేయటమైనది.

కావున ప్రజల ఇబ్బందులు తీర్చుటకు మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పైన తెలిపిన 3వ డివిజన్ లోని ఆయుష్ హాస్పిటల్ పక్కన రోడ్డుకు తారు రోడ్డు వేయుటకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Providing BT Road with hot mix process to Aayush Hospital Beside Road in Ramachandra Nagar Area in 3rd Division. | 28,81,000.00 |

కావున పైన తెలిపిన పనికి రూ.28,81,000/-లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రతిపాదనను స్థాయీ సంఘం వారి ముందు ఉంచడమైనది.
(Rc.E4/121292/2024)

23/154- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 1వ డివిజన్ గుణదల ఉలవచారు కంపెనీ నుంచి దావు బుచ్చయ్య కాలనీ కు కలిపే ప్రధాన రహదారి అయిన బుడమేరు కట్ట రోడ్డు కచ్చా రోడ్డు అయినందున ఇటీవల వచ్చిన బుడమేరు వరదలకు సదరు రోడ్డు పూర్తిగా పాడై ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నందున సదరు రోడ్డుకు ఉలవచారు కంపెనీ నుంచి సాయి సహస్ర లైఫ్ స్పేసేస్ వరకు GSB మరియు WMM తో రోడ్డు వేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR రేట్లను అనుసరించి రూ.39.52 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Formation of Roads With GSB & WMM material from Sai Sahasra Life Spaces to Ulavacharu Company road in Gunadala, 1st Division. | 39.52 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-121284/2024)

24/155- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 1వ డివిజన్ గుణదల దావు బుచ్చయ్య కాలనీ నుంచి ఉలవచారు కంపెనీ కు కలిపే ప్రధాన రహదారి అయిన బుడమేరు కట్ట రోడ్డు కచ్చా రోడ్డు అయినందున ఇటీవల వచ్చిన బుడమేరు వరదలకు సదరు రోడ్డు పూర్తిగా పాడై ప్రయాణీకుల

రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నందున సదరు రోడ్డుకు దావు బుచ్చయ్య కాలనీ నుంచి సాయి సహస్ర లైఫ్ స్పేసెస్ వరకు GSB మరియు WMMతో రోడ్డు వేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.38.65 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Formation of Roads With GSB & WMM material from Davu Buchayya Colony to Sai Sahasra Life spaces in Gunadala, 1st Division. | 38.65 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-121283/2024)

25/156- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 30వ డివిజన్ GVR నగర్ ప్రాంతంలో గల వినాయక్ నగర్ 2, 3 & 4 రోడ్లు కచ్చా రోడ్లు అయినందున ఇటీవల వచ్చిన బుడమేరు వరదలకు సదరు రోడ్లు పూర్తిగా పాడై ప్రజలు మరియు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నందున సదరు పాడై పోయిన రోడ్లకు GSB మరియు WMMతో రోడ్లు వేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR రేట్లను అనుసరించి రూ.48.30 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Formation of Roads With GSB & WMM material to Vinayak Nagar 2, 3 & 4 lanes in G.V.R Nagar in 30th Division. | 48.30 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-121285/2024)

26/157- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 30వ డివిజన్ GVR నగర్ ప్రాంతంలో గల GVR నగర్ "0"వ రోడ్డు, వినాయక్ నగర్ "0"వ రోడ్డు మరియు దావు బుచ్చయ్య కాలనీ 6వ రోడ్డు కచ్చా రోడ్డు అయినందున ఇటీవల వచ్చిన బుడమేరు వరదలకు సదరు రోడ్లు పూర్తిగా పాడై ప్రజలు మరియు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నందున సదరు పాడై పోయిన రోడ్లకు బి.టి. రోడ్లు వేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.48.98 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Providing BT Surface with hotmix process to Davu Buchayya Colony 6th lane, GVR Nagar 0th Lane and Vinayak Nagar 0th lane in GVR Nagar area, 30th Division. | 48.98 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc. E11-121282/2024)

27/158- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 1వ డివిజన్ గుణదల ప్రాంతంలో గల సంగం రోడ్డు మరియు ప్రశాంత్ కాలనీ 1 & 2 క్రాస్ రోడ్లు కచ్చా రోడ్లు అయినందున ఇటీవల వచ్చిన బుడమేరు వరదలకు సదరు రోడ్లు పూర్తిగా పాడై ప్రజలు మరియు వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నందున సదరు పాడై పోయిన రోడ్లకు GSB మరియు WMMతో రోడ్లు వేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR రేట్లను అనుసరించి రూ.46.21 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Formation of Roads With GSB & WMM material to Sangam Road at Gagan Enclave and Prasanth Colony Cross Roads 1 & 2 in Gunadala, 1st Division. | 46.21 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc. E11-121280/2024)

28/159- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు. గవర్నమెంట్ వారి ఉత్తర్వులను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-25 ఆర్థిక సంవత్సరముల నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొందిన 09-12-2024 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 145 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-25 ఆర్థిక సంవత్సరముల నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 145 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.
(ఆర్.సి.E11-121413/2024)

29/160- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ IRR జక్కంపూడి రోడ్డు నందు ఇటీవల వచ్చిన ఆకస్మిక బుడమేరు వరదల కారణముగా ఆ ప్రాంతం అంతా ముంపునకు గురి అయినది. వరదల సమయములో చుట్టుప్రక్కల ప్రాంతం లో ఉన్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడినారు. ఆ సమయములో వరద ప్రవాహం తగ్గించుట తాత్కాలిక పరిష్కారముగా కొన్ని ప్రదేశములలో పైపు కల్వర్టులు ఏర్పాటు చేసినారు. సదరు సమస్యలకు శాశ్వత పరిష్కారము కొరకు IRR జక్కంపూడి రోడ్డు లోని డి.కె.ఆర్ రావు స్ట్రీట్ వద్ద తాత్కాలికముగా వేసిన పైపు కల్వర్టు తీసివేసి బాక్స్ కల్వర్టు నిర్మించవలసిన ఆవశ్యకత కలదు.

కావున సదరు పని నిమిత్తం 58 వ డివిజన్ లో IRR జక్కంపూడి రోడ్డు లోని డి.కె.ఆర్ రావు స్ట్రీట్ వద్ద బాక్స్ కల్వర్టు నిర్మాణం చేయుట కొరకు రూ.36.84 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Construction of Box Culvert at D.K.R.Rao Street on IRR Jakkampudi Road in 58th Division. | 36.84 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc. E11-121313/2024)

30/161- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ IRR జక్కంపూడి రోడ్డు నందు ఇటీవల వచ్చిన ఆకస్మిక బుడమేరు వరదల కారణముగా ఆ ప్రాంతం అంతా ముంపునకు గురి అయినది. వరదల సమయములో చుట్టుప్రక్కల ప్రాంతం లో ఉన్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడినారు. ఆ సమయములో వరద ప్రవాహం తగ్గించుట తాత్కాలిక పరిష్కారముగా కొన్ని ప్రదేశములలో పైపు కల్వర్టులు ఏర్పాటు చేసినారు. సదరు సమస్యలకు శాశ్వత పరిష్కారము కొరకు IRR జక్కంపూడి రోడ్డు లోని స్టార్ ధాబా వద్ద తాత్కాలికముగా వేసిన పైపు కల్వర్టు తీసివేసి, బాక్స్ కల్వర్టు నిర్మించవలసిన ఆవశ్యకత కలదు.

కావున సదరు పని నిమిత్తం 58వ డివిజన్ లో IRR జక్కంపూడి రోడ్డు లోని స్టార్ ధాబా వద్ద బాక్స్ కల్వర్టు నిర్మాణం చేయుట కొరకు రూ.36.84లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Construction of Box Culvert at Star Dhaba on IRR Jakkampudi Road in 58th Division. | 36.84 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-121309/2024)

31/162- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ IRR జక్కంపూడి రోడ్డు నందు ఇటీవల వచ్చిన ఆకస్మిక బుడమేరు వరదల కారణముగా ఆ ప్రాంతం అంతా ముంపునకు గురి అయినది. వరదల సమయములో చుట్టుప్రక్కల ప్రాంతం లో ఉన్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడినారు. ఆ సమయములో వరద ప్రవాహం తగ్గించుట తాత్కాలిక పరిష్కారముగా కొన్ని ప్రదేశములలో పైపు కల్వర్టులు ఏర్పాటు చేసినారు. సదరు సమస్యలకు శాశ్వత పరిష్కారము కొరకు IRR జక్కంపూడి రోడ్డు లోని నారాయణ స్వామి రోడ్డు వద్ద తాత్కాలికముగా వేసిన పైపు కల్వర్టు తీసివేసి, బాక్స్ కల్వర్టు నిర్మించవలసిన ఆవశ్యకత కలదు.

కావున సదరు పని నిమిత్తం 58వ డివిజన్ లో IRR జక్కంపూడి రోడ్డు లోని నారాయణ స్వామి రోడ్డు వద్ద బాక్స్ కల్వర్టు నిర్మాణం చేయుట కొరకు రూ.36.84 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Construction of Box Culvert at Narayana Swamy Road on IRR Jakkampudi Road in 58th Division. | 36.84 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc. E11-121308/2024)

32/163- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ IRR జక్కంపూడి రోడ్డు నందు ఇటీవల వచ్చిన ఆకస్మిక బుడమేరు వరదల కారణముగా ఆ ప్రాంతం అంతా ముంపునకు గురి అయినది. వరదల సమయములో చుట్టుప్రక్కల ప్రాంతం లో ఉన్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడినారు. ఆ సమయములో వరద ప్రవాహం తగ్గించుట తాత్కాలిక పరిష్కారముగా కొన్ని ప్రదేశములలో పైపు కల్వర్టులు ఏర్పాటు చేసినారు. సదరు సమస్యలకు శాశ్వత పరిష్కారము కొరకు IRR జక్కంపూడి రోడ్డు లోని గ్యాస్ కంపెనీ వద్ద తాత్కాలికముగా వేసిన పైపు కల్వర్టు తీసివేసి, బాక్స్ కల్వర్టు నిర్మించవలసిన ఆవశ్యకత కలదు.

కావున సదరు పని నిమిత్తం 58వ డివిజన్ లో IRR జక్కంపూడి రోడ్డు లోని గ్యాస్ కంపెనీ రోడ్డు వద్ద బాక్స్ కల్వర్టు నిర్మాణం చేయుట కొరకు రూ.36.84 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Construction of Box Culvert at Gas Company on IRR Jakkampudi Road in 58th Division. | 36.84 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc. E11-121310/2024)

33/164- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 30వ డివిజన్ దేవి నగర్ 1వ లైన్ నుండి 8వ లైన్ వరకు గల మెయిన్ రోడ్డు వెడల్పు తక్కువ ఉండుట వలన వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నందున సదరు రోడ్డు వెడల్పును విస్తరించి వాహన రాకపోకలకు దారి సులభం అయ్యే విధముగా చర్యలు తీసుకోవలసినదిగా దేవి నగర్ ప్రాంత వాసులు కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.37.30 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| వ. నెం. | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ (రూ. లక్షలు ) |
|---|---|---|
| 1. | Extension of Devi Nagar Main Road From Devi Nagar 1st Line to Devi Nagar 8th Line in 30th Division. | 37.30 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.
(Rc.No. E11-121286/2024)

34/165- లేటు బుస అప్పలస్వామి సర్కిల్–2 లోని వాంబేకాలనీ వాటర్ ట్యాంక్ నందు వాచ్ మన్ గా పనిచేయుచూ ది.23.09.2024వ తేదీన అనారోగ్య రీత్యా మరణించినందున G.O.Ms.No.25, Dt.18.02.2019 ప్రకారం భార్య మరియు చట్టపరమైన వారసులైన బుస కృష్ణకుమారి గారికి రూ.2.00 లక్షలు ఎక్స్గ్రేషియా ఇచ్చుటకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E11-121481/2024)

35/166- శ్రీయుత అదనపు సమగ్ర శిశు అభివృద్ధి అధికారి / నోడల్ అధికారి, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమం మరియు సాధికారత అధికారి, యన్.టి.ఆర్. జిల్లా వారు వారి లేఖ Rc.No.01/A1/2025, Dt.10-01-2025 నందు వారి కార్యాలయము కానూరు, కృష్ణా జిల్లాలో కలదని మరియు గౌరవ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, NTR జిల్లా మరియు డైరెక్టర్, WD & CW డిపార్టుమెంటు, AP., గుంటూరు వారలు సదరు భవనాన్ని ఖాళీ చేసి, సదరు కార్యాలయమును NTR జిల్లా, విజయవాడలోని అద్దె భవనానికి మార్చమని ఆదేశించినందున, O/o. DW & CW & EOకి కార్యాలయ వసతిగా NTR కాంప్లెక్స్‌లోని 3వ అంతస్తు, H2 బ్లాక్‌ను కేటాయించాలని కోరియున్నారు.

అందుపై, విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో గల డా.యన్.టి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్స్ నందు 2వ అంతస్తు నందు ప్రస్తుతము 1463.73 చ. అడుగుల విస్తీర్ణముతో ఖాళీగా వున్న H2 బ్లాకులను ఆఫీసు ఏర్పాటుకు అనుకూలముగా ఉన్నదని రెవిన్యూ ఇనస్పెక్టరు-II (ఎస్టేట్స్) తెలియజేసియున్నారు.

ప్రభుత్వము వారు G.O.Ms.No.37, Finance (FMU-TR&B) Department, dt.07-03-2016 నందు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయములు ప్రైవేటు బిల్డింగ్ లలో ఏర్పాటు చేసుకొను సందర్భములో చెల్లించవలసిన అద్దెను విజయవాడ ప్రాంతములో చ.అ నకు రూ.15/-లు చెల్లించవలసినదిగాను మరియు ప్రతి రెండు సంవత్సరముల లీజు కాలము తదుపరి నిర్ణయించిన అద్దె పై 5% పెంపుదలతో చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

అందుపై అదనపు సమగ్ర శిశు అభివృద్ధి అధికారి / నోడల్ అధికారి, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమం మరియు సాధికారత అధికారి, యన్.టి.ఆర్. జిల్లా వారు కోరిన విధముగా ప్రస్తుతము డా. యన్.టి.ఆర్. కమర్షియల్ కాంప్లెక్స్ నందలి 2వ అంతస్తు నందు ఖాళీ గా వున్న 1463.73 చ.అడుగుల విస్తీర్ణము గల H2 బ్లాకును వారి కార్యాలయము ఏర్పాటు చేసుకొనుటకు కేటాయిస్తూ పై పేర్కొనిన ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి చ.అ నకు రూ.15/-లు చొప్పున నెలసరి అద్దె రూ.21,960/- (1464 S.ft. X Rs.15/- per S.ft.) లుగా నిర్ణయిస్తూ మరియు ప్రతి రెండు సంవత్సరముల బ్లాక్ పిరియడ్ కు కొనసాగుచున్న అద్దెపై 5% పెంపుదలతో అద్దె వసూలు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N3-100627/2025 – E.No.78747)

36/167- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో ఉన్న 37వ డివిజన్ నందు ఇరిగేషన్ లాకుల నుంచి ప్రకాశం బ్యారేజ్ వంతెన వరకు కాలువ పొడవున సైడ్ మార్జిన్ లో రోడ్ లేనందున వాహనముల పార్కింగ్ కు ఇబ్బంది కలుగుతుంది. అందువలన ఇరిగేషన్ లాకుల నుంచి ప్రకాశం బ్యారేజ్ వంతెన వరకు కాలువ పొడవున సైడ్ మార్జిన్ లో బి.టి రోడ్ వేయుటకు గౌరవ కమీషనర్ గారు నిర్ణయించారు.

కావున సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ. 43.95 లక్షలు వచ్చియున్నది.

| S.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 37వ డివిజన్ నందు ఇరిగేషన్ లాకుల నుంచి ప్రకాశం బ్యారేజ్ వంతెన వరకు కాలువ పొడవున సైడ్ మార్జిన్ లో బి.టి రోడ్ వేయుటకు.<br>పొడవు = 155.00 మీటర్లు , వెడల్పు = 17.00 మీటర్లు. | 43.95 |
| | మొత్తము : | **43.95** |

సదరు ఖర్చును అనగా రూ.43.95 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E6-101009/2025)

37/168- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో ఉన్న 50వ డివిజన్ నందు డోర్ నెం.6-13/2-52 & 54, నూకాలమ్మ టెంపుల్ నుంచి మద్దెల రాములమ్మ ఇంటి వరకు వున్న రిటైనింగ్ వాల్ వర్షాల వలన బాగా దెబ్బతిన్నది. దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున నూకాలమ్మ టెంపుల్ నుంచి మద్దెల రాములమ్మ ఇంటి వరకు కొత్త రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయుటకు స్థానిక కార్పోరేటర్ గారు కోరియున్నారు.

కావున కార్పోరేటర్ గారు కోరిన ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.49.29 లక్షలు వచ్చియున్నది.

| S.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 50వ డివిజన్ నందు డోర్ నెం.6-13/2-52 & 54, నూకాలమ్మ టెంపుల్ నుంచి మద్దెల రాములమ్మ ఇంటి వరకు కొత్త రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయుటకు<br>పొడవు = 36.00 m, ఎత్తు =6.00 m. | 49.29 |
| | మొత్తము : | **49.29** |

సదరు ఖర్చును అనగా రూ. 49.29 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E6-100215/2025)

38/169- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని హెచ్.బి. కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నందు గల పంపు సెట్ మోటార్లు ఇటీవల వచ్చిన కృష్ణానది మరియు బుడమేరు వరదల కారణముగా పూర్తిగా దెబ్బతినడం వలన నూతనముగా మూడు 40 H.P. సబ్మెర్సిబుల్ నాన్-క్లాగ్ పంపు సెట్లు ఏర్పాటు చేయుట కొరకు ముందుంచటమైనది.

ప్రస్తుతం ఉన్న హెచ్.బి. కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నందు ఒక బావి అండర్ గ్రౌండ్ నీటిని సేకరించుట కొరకు మరియు రెండో బావి నందు డి.వి.డి. పంప్ సెట్‌ల ద్వారా డ్రైనేజీ నీటిని పంపింగ్ చేయుట కొరకు ఏర్పాటు చేయడమైనది. కానీ ఇటీవల వచ్చిన కృష్ణానది మరియు బుడమేరు వరదల కారణముగా సదరు ఈ డి.వి.డి పంప్ సెట్‌లు మరియు రెండు బావిల మధ్య ఉన్న కాంక్రీట్ గోడ నిర్మాణం పూర్తిగా దెబ్బతినడం జరిగింది. కావున ఈ D.P స్టేషన్ నందు ఆస్తి నష్టం వాటిల్లిన బావులను పునర్నిర్మించవలసి ఉన్నది మరియు కొత్త పంపు సెట్‌లను కూడా ఏర్పాటు చేయవలసియున్నది. సదరు హెచ్.బి. కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ పునర్నిర్మించుటకు సుమారుగా ఒక సంవత్సరం కంటే ఎక్కువ సమయం పడుతుంది. ఈ కారణాల వల్ల ప్రస్తుతం స్క్రీనింగ్ ఛాంబర్ వద్ద స్టాండ్‌బై సబ్‌మెర్సిబుల్ నాన్-క్లాగ్

పంప్ సెట్‌లను తాత్కాలికంగా ఏర్పాటుచేసి డ్రైనేజీ వాటర్ పంపింగ్ చేయడం జరుగుతుంది. దీనికి ప్రత్యామ్నాయంగా మూడు 40 H.P. సబ్మెర్సిబుల్ నాన్-క్లాగ్ పంపు సెట్లు, ప్యానల్ బోర్డ్ మరియు అన్ని ఉపకరణాలతో స్క్రీనింగ్ ఛాంబర్ వద్ద ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు అంచనాలు తయారు చేయడమైనది. తదుపరి డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత ఈ మూడు 40 H.P సబ్‌మెర్సిబుల్ నాన్-క్లాగ్ పంప్ సెట్లు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నందలి డ్రైనేజీ నీటి ఛాంబర్‌లో(wet well) ఉపయోగించుట జరుగును.

ఈ ప్రక్రియలో భాగంగా స్క్రీనింగ్ చాంబర్ లో 300mm ISMB బీమ్‌లను ఏర్పాటు చేసి దాని మీద మూడు 40 H.P సబ్మెర్సిబుల్ నాన్-క్లాగ్ పంపు సెట్ల ను అమర్చి, 200mm ISMB బీమ్‌లు, 6mm M.S చెకర్డ్ ప్లేట్ తో ప్లాట్‌ఫారమ్ నిర్మాణం చేయుట జరుగును. స్క్రీనింగ్ ఛాంబర్ వెలుపల Chain Pulli Hosting కొరకు 200mm ISMB బీమ్‌ల తో రూఫ్ టాప్ నిర్మాణం చేపట్టబడును. ఈ మూడు 40 H.P సబ్మెర్సిబుల్ నాన్-క్లాగ్ పంపు సెట్లు నుండి 200mm డయా మరియు 400mm డయా M.S పైప్ లైన్ ఏర్పాటు చేసి డ్రైనేజీ నీటిని 20 MLD STP జక్కంపూడి కి పంపింగ్ చేయుట జరుగును.

కావున హెచ్.బి కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ నందు నూతనముగా మూడు 40 H.P సబ్మెర్సిబుల్ నాన్-క్లాగ్ పంపు సెట్లు ఏర్పాటు చేయు ప్రతిపాదనల నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.49,70,000/- లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2024-2025 బడ్జెట్ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచూ స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(ఆర్.సి.ఇ3-101064/2025 )

39/170- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధికి సమీపములోని జక్కంపూడి నందు UASBR టెక్నాలజీతో విజయవాడ నగరపాలక సంస్థ వారు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలతో 20 MLD డ్రైనేజ్ నీటి శుద్ధి కర్మాగారం (STP) యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ చేయుట జరుగుచున్నది. ప్రస్తుతం సదరు ప్లాంట్ నిర్వహణను **M/s.S.G Envirotech, Kakinada**, వారితో నిబంధనల ప్రకారం నిర్వహించటం జరుగుతుంది. సదరు అగ్రిమెంట్ ప్రకారం ప్లాంట్ నిర్వహణ కాల పరిమితి ది. 28-02-2025 తో ముగియనున్నది.

ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనల ప్రకారం వన్ టౌన్ ప్రాంత ప్రజలకు అసౌకర్యం కలగకుండా, ఉండేందుకు UASBR సాంకేతికతతో జక్కంపూడిలో 20 MLD మురుగునీటి శుద్ధి కర్మాగారం (STP) యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు కెమిస్ట్, స్కిల్డ్ ఎలక్ట్రీషియన్, ఆపరేటర్లు & హేల్పెర్ / మజ్దూర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు ల్యాబ్ కెమికల్ టెస్టులు సహా అవసరమైన సిబ్బందితో కొనసాగించవలసియున్నది. మరియు రోజువారీ ల్యాబ్ కెమికల్ టెస్ట్ల పరీక్షలు నిర్వహించడానికి రసాయనాలు, ఇన్‌స్ట్రుమెంటేషన్ పరికరాల మరమ్మత్తులు మరియు నిర్వహణ కోసం కేబుల్స్, కెపాసిటర్‌లు, ఫ్యూజులు మరియు ఇతర సామగ్రి, పాలీ ఎలక్ట్రోలైట్ మెటీరియల్ ఖర్చుతో పాటు వ్యర్థ పదార్థాలు, గ్రిట్ మరియు స్లడ్జ్ రవాణా కోసం అద్దెకు వాహనములు మొదలగు వాటితో నిర్వహించబడుచున్నది. కావున అగ్రిమెంట్ ప్రకారం ప్లాంట్ నిర్వహణ ది.28-02-2025 తో ముగుస్తున్నందున ప్రజల అవసరముల దృష్ట్యా ఒక సంవత్సర కాలం పాటు ప్లాంట్ నిర్వహణ కొరకు అంచనాలు తయారు చేయబడినవి.

కావున "జక్కంపూడి నందలి 20 MLD మురుగునీటి శుద్ధి ప్లాంట్ (STP) యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ 12 నెలల వ్యవధి (అనగా ది.01.03.2025 నుండి 28.02.2026 వరకు)" తయారు చేసిన అంచనా మొత్తము రూ.43,24,000/- లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పనికి అగు ఖర్చును 2024-2025 బడ్జెట్ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచూ స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3-101141/2025 )

40/171- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లు, భవనాలు, ఉధ్యానవనాలు & స్టేడియంలు మొదలైన వివిధ అభివృద్ధి పనులను ఒక క్రమపద్ధతిన చేపట్టుటకు మరియు అమృత్ 2.0, స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 సమర్ధవంతంగా అమలు చేయడానికి VMC అధికారులతో కలిసి పనిచేయడానికి ఒక అర్బన్ ప్లానర్ యొక్క సేవలు అవసరం. దీనిపై ఉన్నత అధికారుల సూచనల మేరకు అవుట్‌సోర్సింగ్ విధానముపై ఒక అర్బన్ ప్లానర్ ను నియమించుటకు ప్రతిపాదనలు చేయడమైనది.

పైన తెలిపిన విధముగా అర్హత కలిగిన అర్బన్ ప్లానర్ **(Engaging of Urban Planner for a period of One Year)** ఒక సంవత్సర కాలమునకు అవుట్‌సోర్సింగ్ విధానముపై నియమించుటకు తయారు చేసిన అంచనా మొత్తము **రూ.7,80,000/-** (అక్షరాల ఏడు లక్షల ఎనభై వేలు మాత్రమే) లను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు అనుమతి కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది .
(Rc.E9- 101238/2024)

41/172- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 49వ డివిజన్ లో వీరయ్య వీధి కొండ ప్రాంతము లో రిటైనింగ్ వాల్ నిర్మించుటకు రోడ్లు, డ్రైన్ లు, భవన నిర్మాణముల ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.CR.No.MC/2024-2025/370, Dt.29-11-2024 న ఆమోదించడం జరిగింది.

కావున, ప్రత్యేక కమిటీ తీర్మానము మరియు అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2024-25 రేట్ల ప్రకారము తయారు చేయగా, రూ.35,80,000/-లు వచ్చియున్నది.

| S.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 49వ డివిజన్ లో వీరయ్య వీధి కొండ ప్రాంతము లో రిటైనింగ్ వాల్ నిర్మించుట గురించి.<br>రిటైనింగ్ వాల్ పొడవు = 23.00 m, ఎత్తు =8.00 m. | 35.80 |
| | మొత్తము : | **35.80** |

అంచనా విలువ రూ.35,80,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-121507/2024)

42/173- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 38వ డివిజన్ లోని అర్జున్ వీధి బాగా గుంతలుపడి పాడైపోయినది. పాడైపోయిన ప్రాంతము లో నూతన రోడ్డు నిర్మించవలసినదిగా గౌరవ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యుల వారు ఆదేశించియున్నారు.

కావున, అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2024-25 రేట్ల ప్రకారము తయారు చేయగా, రూ.47,99,000/-లు వచ్చియున్నది.

| S.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 38వ డివిజన్ లోని అర్జున్ వీధి నందు సి.సి. రోడ్డు నిర్మించుట గురించి..<br>రోడ్డు మొత్తము పొడవు = 452 మీటర్లు,<br>రోడ్డు వెడల్పు =6.0 మీటర్లు. | 47.99 |
| | మొత్తము : | **47.99** |

అంచనా విలువ రూ.47,99,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు/కార్పోరేటర్ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-120447/2024)

43/174- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 44వ డివిజన్ విద్యాధరపురం లేబర్ కాలనీ నందు ఆరు బిల్డింగ్స్ వద్ద కొద్దిపాటి వర్షానికి కాలువ లోని నీరు ఇళ్లలలోకి ప్రవేశిస్తున్న కారణంగా డివిజన్ కార్పోరేటర్ గారు సమస్య పరిష్కరించవలసినదిగా కోరియున్నారు. వార్డు పర్యటనలో గౌరవ కమీషనర్ గారు సమస్య ను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించియున్నారు. తదనుగుణంగా ఉన్నతాధికారులు అవుట్ ఫాల్ డ్రైన్ ను బై పాస్ రోడ్డు నుండి RTC Work Shop Road వరకు నిర్మించవలసినదిగా ఆదేశించినారు.

కావున, అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2024-2025 రేట్ల ప్రకారము తయారు చేయగా, రూ.45,89,000/-లు వచ్చియున్నది.

| S.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 44వ డివిజన్ నందు అవుట్ ఫాల్ డ్రైన్ ను బై పాస్ రోడ్డు నుండి RTC Work Shop Road వరకు నిర్మించుట.<br>పొడవు = 290.00 Mt.<br>వెడల్పు = 1.00 Mt. | 45.89 |
| | మొత్తము : | **45.89** |

అంచనా విలువ రూ.45,89,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-100784/2025)

44/175- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మొత్తము 12 ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రములు కలవు. సదరు 12 ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రములలో 12 శాశ్వత ఆయుర్వేద వైద్యాధికారి పోస్టులు మంజూరు కాబడి ఉన్నవి. అందులో ప్రస్తుతము ఇద్దరు (2) శాశ్వత ఆయుర్వేద వైద్యాధికారులు మరియు ఆరుగురు (6) కాంట్రాక్ట్ బేసిస్ పై విధులను నిర్వహించుచున్న వైద్యాధికారులు కలరు. మిగిలిన నాలుగు (4) ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రములందు విధులను నిర్వహించుచున్న వైద్యాధికారులు ప్రభుత్వము వారి నిబంధనల మేరకు పదవీ విరమణ పొందిన కారణముగా ఖాళీలు ఏర్పడినవి. సదరు ఖాళీ ఏర్పడిన నాలుగు ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రముల వివరములు – 1) కొత్తపేట ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రము, 2) అజిత్ సింగ్ నగర్ ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రము, 3) కృష్ణలంక ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రము మరియు 4) దుర్గాపురం ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రము. సదరు ఖాళీ ఏర్పడిన నాలుగు ఆయుర్వేద వైద్య చికిత్స కేంద్రములలో గల నాలుగు (4) ఆయుర్వేద వైద్యాధికారుల పోస్టులను కొత్త వారితో భర్తీ చేయుటకుగాను, ప్రభుత్వము వారి అనుమతి కోరుటకుగాను, గౌరవ స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు ప్రతిపాదన ఇప్పటికే సమర్పించడమైనది. సదరు ప్రక్రియ ద్వారా ఆ నాలుగు (4) ఆయుర్వేద వైద్యాధికారుల పోస్టులను భర్తీ చేయుటకు సమయం పట్టును.

ఈ క్రమములో ఇంతకు పూర్వము రిటైర్ కాబడిన నలుగురు (4) ఆయుర్వేద వైద్యాధికారుల 1) డా . పి. రవీంద్ర బాబు, 2) డా. పి.వి.డి.ప్రసాద్, 3) డా . బి.అరుణ కుమారి మరియు 4) డా . బి.మురళీ మోహన్ ది.26-10-2024 న గల వారి అర్జీలో వారు విజయవాడ నగరపాలక సంస్థ లో 1992 నుండి 2023 వరకు దాదాపు 31 సంవత్సరములపాటు కాంట్రాక్టు పద్ధతిపై ఆయుర్వేద వైద్యాధికారులుగా పనిచేసి రిటైర్ కాబడినామని ప్రస్తుతము

(4) ఆయుర్వేద వైద్యాధికారుల పోస్టులు ఇంకనూ ఖాళీ గా ఉన్నందున వారిని మరల కాంట్రాక్టు పద్ధతిపై తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది ఏమనగా సదరు ఖాళీ గా ఉన్న నాలుగు (4) ఆయుర్వేద వైద్యాధికారుల పోస్టులను కొత్త వారితో భర్తీ చేయుటకు సమయం పట్టునందున ఆయా ప్రాంతాల ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా సదరు రిటైరు కాబడిన (4) ఆయుర్వేద వైద్యాధికారులైన 1) డా.పి. రవీంద్ర బాబు, 2) డా. పి.వి.డి.ప్రసాద్, 3) డా.బి.అరుణ కుమారి మరియు 4) డా. బి.మురళీమోహన్ లను ఆరు నెలల (6 months) పాటు అనగా ది.01-01-2025 to 30-06-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఆయుర్వేద వైద్యాధికారులుగా నియమించుకోవటానికి మరియు నెలకు ఒక్కొక్కరికి రూ.37,100/- చెల్లించుటకుగాను మరియు ఆరు నెలలకు ఇందుకు అగు ఖర్చు రూ.8,90,400/-లు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి చెల్లించుటకు గాను స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్1-117585/2024)

45/176- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో చనుమోలు వెంకట్రావు ఫ్లై-ఓవర్ వద్ద "స్వచ్ఛ సర్వేక్షణ లో భాగంగా అవుట్ ఫాల్ డ్రైన్ నందలి చెత్తను తొలగించుటకు మెకానికల్ మల్టీరేక్ స్క్రీన్" ఏర్పాటు చేయుట కొరకు ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి ఆదేశముల మేరకు ప్రతిపాదనలు తయారు చేయడమైనది.

ప్రస్తుతం స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా నగర పరిధిలో అనేక పనులు చేపట్టుట జరుగుచున్నది. ఈ క్రమములో చనుమోలు వెంకట్రావు ఫ్లై-ఓవర్ వద్ద అవుట్ ఫాల్ డ్రైన్ చెత్తను తొలగించుటకు మెకానికల్ మల్టీరేక్ స్క్రీన్ ను ఏర్పాటు చేయుటకు ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు ఆదేశించడమైనది. మిల్క్ ప్రాజెక్టు వద్ద గల ప్రధాన మురుగునీటి కాలువల ద్వారా వచ్చి చేరు చెత్త బుడమేరు వాగులోకి చేరకుండా మెకానికల్ మల్టీరేక్ స్క్రీన్ ద్వారా వేరు చేయుట జరుగును. దీనికొరకు ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల ప్రకారం మెకానికల్ మల్టీరేక్ స్క్రీన్ ను ఏర్పాటు చేయు ప్రదేశమును ఉన్నతాధికారులతో కలిసి తనిఖీ చేసి చనుమోలు వెంకటరావు ఫ్లై-ఓవర్ వద్ద అవుట్ ఫాల్ డ్రైన్ పై మెకానికల్ మల్టీరేక్ స్క్రీన్ ను ఏర్పాటు చేయుట కొరకు అంచనాలు తయారు చేయడమైనది. ఈ అంచనాల విలువ తక్కువ ధరకు ఇచ్చిన కొటేషన్ ఆధారంగా రూ.44,90,000/- వచ్చినది.

కావున "చనుమోలు వెంకట్రావు ఫ్లై-ఓవర్ వద్ద అవుట్ ఫాల్ డ్రైన్ పై నిర్మించ తలపెట్టిన మెకానికల్ మల్టీరేక్ స్క్రీన్" కు తయారు చేసిన అంచనా మొత్తము రూ.44,90,000/-లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పనికి అగు ఖర్చును 2024-2025 బడ్జెట్ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు e-procurement ప్లాట్ ఫాం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచూ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ముందుంచడమైనది.
(Rc.E3-101433/2025)

46/177- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో SHG నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీమేడ్ ఫ్యాషన్ గార్మెంట్స్ తయారీ నందు శిక్షణ ఇచ్చుటకు మరియు వారి ఆర్థిక స్థితి గతులను అభివృద్ధి పరచుటకు విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానందరెడ్డి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ నందు 2005 నుండి శిక్షణా కేంద్రము నిర్వహించబడుచున్నది.

బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్స్ నందు నిర్వహించుచున్నశిక్షణా కేంద్రమునకు ఇన్స్ట్రక్టర్ గా శ్రీ కోలా సత్యనారాయణ రూ.13000/- లు గౌరవ వేతనము తో పనిచేయుచున్నారు. వీరి సేవలను స్థాయీ సంఘము తీర్మానము నెం.SC/2024-2025/27, ది.26-07-2024 ప్రకారం ది.02-02-2025 నుండి 31-12-2025 వరకు 11 నెలల కాలం పాటు పొడిగించియున్నారు. ఈ కాల పరిమితి ది.31-01-2025 తో ముగియనున్నది.

శ్రీ. కోలా సత్యనారాయణ, ఇన్స్ట్రక్టర్ ది.22-01-2025 న తన అర్జీ ద్వారా విజయవాడ చుట్టుగుంట కాంప్లెక్స్ నందు SHG మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి

కలిపించుటకు రెడీమేడ్ ఫ్యాషన్ డిజైన్ నందు శిక్షణ ఇచ్చుచున్నానని తనను ఇన్స్ట్రక్టర్ గా ది. 01-02-2025 నుండి 31-12-2025 వరకు కొనసాగించవలసినదిగా కోరినారు.

కావున శ్రీ కె. సత్యనారాయణ గారి సేవలను ఒక రోజు అనగా ది.01-02-2025 న నిలుపుదల చేసి మరొక 11 నెలల కాలము పాటు అనగా ది. 02-02-2025 నుండి 31-12-2025 వరకు వీరి కాలపరిమితి పొడిగించుటకు మరియు వారిని కాంట్రాక్టు పద్ధతి పై జీతం రూ. 13,000/- లు చెల్లించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదం కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి. యు4-16388/2004)

47/178- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లో వున్న జిమ్ లు, స్టేడియం లు మరియు స్విమ్మింగ్ ఫూల్స్ నందు క్రీడా కారులకు శిక్షణ యిచ్చు నిమిత్తము (22) కోచ్ పోస్టులను విజయవాడ నగర పాలక సంస్థ స్థాయీ సంఘము వారు ఆమోదించుట జరిగియున్నది. సదరు (22) కోచ్ ల స్థానములో ప్రస్తుతము 16 మంది కోచ్ లు మాత్రమే పనిచేయుట జరుగుచున్నది. (మిగతా (6) పోస్టులలో 1 జిమ్ కోచ్, 3 లైఫ్ గార్డు లు మరియు 2 బ్యాడ్మింటన్ కోచ్ పోస్టు లను భర్తీ చేయవలసి యున్నది) సదరు ప్రకియలో భాగముగా క్రీడాకారుల సౌకర్యార్థం నగర పాలక సంస్థ వారి యొక్క సేవలను విడతల వారీగా పొడిగించుట జరుగుచున్నది, ప్రస్తుతము వారి కాల పరిమితి మార్చి 2025 నాటికి ముగియనున్నది.

నగరపాలక సంస్థ ఆధీనం లోని శిక్షణా శిబిరములను నడుపుటకు వీరి యొక్క అవసరము వున్న కారణముగా వీరి యొక్క కాల పరిమితి మరియొక సంవత్సరము అనగా ఏప్రిల్ 2025 నుండి మార్చి 2026 వరకు పొడిగించవలసినదిగాను, అందులకు అగు వ్యయము కోచ్ ఒక్కొక్కరికి నెలకు రూ. 15,000/- చొప్పున మొత్తము 19 మంది కోచ్ లకు సంవత్సరమునకు అగు వ్యయము రూ. 34,20,000/-మరియు యోగా టీచర్ ఒకరికి (1) నెలకు రూ.18,000/- చొప్పున సంవత్సరమునకు అగు వ్యయము రూ.2,16,000/-మొత్తము మరియు (2) బ్యాడ్మింటన్ కోచ్ లకు నెలకు రూ.20,000/- చొప్పున సంవత్సరమునకు 4,80,000/- వెరసి మొత్తము సంవత్సరమునకు అగు వ్యయము రూ.41,16,000/- మంజూరు కోరుచున్న ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.
(ఆర్సి.స్పోర్ట్స్ /131379/2024)

48/179- విజయవాడ నగరపాలక సంస్థ G.O.Ms.No.198, తేది. 24-11-2020 ప్రకారం ఆస్తిపన్ను విధింపు విధానము రెంటల్ వాల్యూ సిస్టం నుండి క్యాపిటల్ వాల్యూ సిస్టంకు మార్పు చేయుట జరిగినది. సదరు క్యాపిటల్ వాల్యూ సిస్టంకు మార్పు చేయని అసెస్మెంట్లు మొత్తము 877 విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కలవని, వాటిని వెంటనే C.V System నకు మార్పుచేయవలసిందిగా అనగా ఆఫీసు రికార్డుల నందు డేటా ప్యూరిఫికేషన్ చేసుకొనవలసిందిగా కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు సూచించారు.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల C.V System నకు మార్పు చేయబడని 877 అస్సెస్మెంట్లను విజయవాడ నగరపాలక సంస్థ రెవిన్యూ డేటా బేస్ నందు పరిశీలించగా సదరు 877 అసెస్మెంట్లు నందు 16 అసెస్మెంట్లు C.V System నకు మార్పు చేయుట జరిగినది. మిగిలిన 861 అసెస్మెంట్లును వసూళ్ళకు సాధ్యము కానివి మరియు C.V System నకు ఈ క్రింది కారణముల వలన మార్పు చేయుటకు అవకాశము లేదు.

| CV PENDING ASSESSMENTS TO BE WRITEOFF IN VMC | | | |
|---|---|---|---|
| Sl.No. | Circle | No. of assessments | Demand |
| 1 | I | 64 | 1,41,541 |
| 2 | II | 757 | 1,64,53,735 |
| 3 | III | 40 | 55,486 |
| TOTAL | | 861 | 1,66,50,762 |

| CATEGORY WISE | | | |
|---|---|---|---|
| Sl.No. | Category of Reason | No. of assessments | Demand |
| 1 | Demolished / Removed | 299 | 45,65,420 |
| 2 | Zero Plinth | 234 | 8,28,686 |
| 3 | Not Traced Due to lack of Door Number | 171 | 21,81,421 |
| 4 | Double Assessment | 82 | 26,60,163 |
| 5 | Clubbed | 36 | 47,24,442 |
| 6 | HT to VLT | 25 | 16,21,619 |
| 7 | VLT to HT | 12 | 63,252 |
| 8 | Ex- service man | 2 | 5,759 |
| TOTAL | | 861 | 1,66,50,762 |

ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ కార్పోరేషన్ యాక్ట్ సెక్షన్ – 281 ప్రకారం కమీషనర్ గారు, తమ అభిప్రాయంతో వసూలుకు సాధ్యము కాని అసెస్మెంట్లు యొక్క పన్ను బకాయిలు స్టాండింగ్ కమిటి వారి ఆమోదముతో రద్దుపరచవచ్చును. కావున వసూలుకు సాధ్యము కాని 861 అస్సెస్మెంట్లను C.V System నకు మార్పు చేయుటకు అవకాశము లేనందున సదరు అసెస్మెంట్లను మరియు డిమాండ్ ను రద్దు పరుచుటకు గాను స్టాండింగ్ కమిటీ వారి నిర్ణయము కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

జత : స్టేట్ మెంట్ జతచేయడమైనది.
(RC.AC2/A8-115828/2021)

49/180- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో గవర్నర్ పేట పాత బస్టాండ్ సమీపములో A.P.S.R.T.C గవర్నర్ పేట డిపోకు చెందిన 0.58 Acres స్థలమునకు 3 అసెస్మెంట్లతో ఖాళీ స్థలం పన్ను విధించడమైనది. సదరు స్థలం పై పన్ను చెల్లింపునకై డిమాండ్ నోటిసు (01-04-2014 - 31-03-2021) జారీ చేయటమైనది. అందుపై ది.25-11-2020న లేఖ నెం.M1/793(06)/2015-GVPT-II ద్వారా A.P.S.R.T.C వారు సదరు స్థలమును Sculpture Park గా అభివృద్ధి చేయుటకు 2016 సం., లో విజయవాడ నగరపాలక సంస్థ వారికి సదరు స్థలం స్వాధీనం చేసినామని పన్ను రద్దు చేయవలసినదిగా కోరినారు. ఈ కార్యాలయము లేఖ నెం.120296/2020, తేది.11-02-2021 నందు పై అస్సెస్మెంట్ల పై 2014 సం., నుండి 2016/1 వరకు చెల్లించవలసిన పన్ను బకాయిలు రూ.16,03,800/- పన్ను చెల్లించవలసినదిగా A.P.S.R.T.C వారికి తెలియజేయటమైనది.

తదుపరి A.P.S.R.T.C వారి లేఖ నెం. P6/793(GEN)/2024-BPTO/NTR, తేది.23-10-2024 నందు ఈ క్రింద పేర్కొనబడిన 3 అసెస్మెంట్లకు సంబంధించి రూ.16,03,800/- లు డి.డి నెం.035968, తేది.09-02-2022న చెల్లించినామని తెలిపినారు. మరియు గౌరవనీయులైన కృష్ణా జిల్లా కలెక్టర్ గారి ఆదేశముల మేరకు 2016 కృష్ణా పుష్కరాల కొరకు నగరము సుందరీకరణంలో భాగంగా Scrap Sculpture Park నిర్మించుటకు ఈ ఖాళీ స్థలమును నగర పాలక సంస్థ వారికి అప్పగించినట్లుగా తెలిపినారు. రూ.16,03,800/-. బ్యాంక్ ఎడ్వైస్ మెంట్ నెం.3372, తేది.17-02-2022న నగర పాలక సంస్థ నిధులకు జమ అయినవి మరియు 2016 సం., A.P.S.R.T.C వారికి సంబంధించిన 0.58 Acres నందు విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ యొక్క ఆధ్వర్యంలో Scrap Sculpture Park అభివృద్ధి చేయబడి, నిర్వహణలో ఉంది. కావున ఈ జమ అయిన మొత్తమును 3 అస్సెస్మెంట్లకు సంబంధించి ది.01-04-2014 నుండి ది.30-09-2015 (3 అర్ధ సం.లకు) ఖాళీ స్థలము పన్ను (అసలుగా) సర్దుబాటు చేయవలసి వున్నది. సదరు స్థలం యందు Scrap Sculpture Park డెవలప్ చేయబడి విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ యొక్క ఆధ్వర్యంలో ఉన్నందున యీ దిగువ చూపిన విధముగా పన్ను బకాయిలు మరియు పెనాల్టీ మొత్తమును రద్దు పరచవలసి వున్నది.

| Sl. No | Amount paid | | | | | Balance to be paid | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | Asst.No. | Period from to | Demand | Pen alty | Total | Period from to | Demand | Penalty | Total |
| 1 | 1073221634 | 2014-2015/1 to 2015-2016/1 | 6,37,800 | 0 | 6,37,800 | 2015-2016/2 to 2024-2025/2 | 40,39,400 | 54,55,316 | 94,94,716 |
| 2 | 1073221642 | 2014-2015/1 to 2015-2016/1 | 4,83,000 | 0 | 4,83,000 | 2015-2016/2 to 2024-2025/2 | 30,59,000 | 41,31,260 | 71,90,260 |
| 3 | 1073221635 | 2014-2015/1 to 2015-2016/1 | 4,83,000 | 0 | 4,83,000 | 2015-2016/2 to 2024-2025/2 | 30,59,000 | 41,31,260 | 71,90,260 |
| | | Total | 16,03,800 | 0 | 16,03,800 | Total | 1,01,57,400 | 1,37,17,836 | 2,38,75,236 |

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ యాక్ట్ సెక్షన్ 281 ప్రకారము కమీషనర్ గారు, తమ అభిప్రాయముతో వసూలుకు సాధ్యము కాని పన్ను బకాయిలు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో రద్దు పరచవచ్చును.

కావున పైన ఉదహరించిన 3 అస్సెస్మెంట్లకు 2015-2016/1 సంవత్సరము వరకు A.P.S.R.T.C వారు చెల్లించిన మొత్తము రూ.16,03,800/- అసలుగా పరిగణించి సర్దుబాటు చేయుటకు సదరు పై అస్సెస్మెంట్లకు 2015-2016/2 అర్ధ సంవత్సరము నుండి 2024-2025/2 సం.వరకు వున్న మొత్తం రూ.2,38,75,236/- (డిమాండ్ రూ.1,01,57,400/- మరియు పెనాల్టీ రూ. 1,37,17,836/-)లు మరియు పై 3 అస్సెస్మెంట్స్ ను రద్దు పరుచుటకు (write off)కు గాను స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచబడిన ఆఫీసు వారి సూచనను చదవటమైనది.

జత : స్టేట్ మెంట్ జతచేయడమైనది.
(RC.AC2/A6-120296/2020)

50/181- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.83 M.A&UD, తేది.15-3-1997 మరియు G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము ఆస్తిపన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా శ్రీ తాటిచెట్టు నాగరాజు మాజీ సైనిక ఉద్యోగి కోరియున్నారు.

గతములో సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ప్రభుత్వమువారి ఉత్తర్వులు నెం.83 M.A&UD, తేది.15-3-1997 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి ఒక సొంత భవనమునకు ఆస్థి పన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5 నందు ఈ క్రింది పరతులకు లోబడి, ఆస్తిపన్నును చెల్లించుట మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించ వచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను;

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగి ఇంటిపన్ను మినహాయింపు కొరకు ఆర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికుడు వారి భవనములో సొంతముగానే వుంటున్నారు. ఎటువంటి అద్దె దారులకు ఇచ్చి యుండలేదు.

IN-SERVICEMAN PROPERTY TAX EXEMPTION AS ON 01-04-2025

| SL. NO. | FILE NO. | NAME (Sarvasri) | ASSESSMENT NO. | WARD NO. | Present Half Year Tax Rs. |
|---|---|---|---|---|---|
| 1 | A8-106150/2024 | Sri Thatichettu Nagaraju | 1073235686 | 57 | 1809/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5 మరియు ప్రస్తుతము అమలు లో ఉన్న G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ఆస్తిపన్ను 01-04-2025 నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(RC.AC2/A8-106150/2024)

51/182- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ - 2 పరిధిలో గవర్నర్ పేట ఏరియా నందు ఏలూరు లాకులు ప్రాంతములో వార్డు నెం.21A లో పూర్వము A.P.S.R.T.C (పాత బస్టాండ్) కలదు. ఈ పాత బస్టాండ్ పరిధిలో గతములో వివిధ రకములైన A.P.S.R.T.C వారి షెడ్డులు వున్నవి. వాటికి విజయవాడ నగర పాలక సంస్థ వారు ఆస్థి పన్ను విధించినారు. యీ దిగువ 15 నెంబర్లు గల అస్సెస్మెంట్ల నెంబర్లు కు సంబంధించిన ఆస్థి పన్ను బకాయిలు చెల్లించవలసినదిగా DO Letter ద్వారా ది.01-10-2024న A.P.S.R.T.C వారిని విజయవాడ నగర పాలక సంస్థ వారు కోరియున్నారు. అందుపై A.P.S.R.T.C గవర్నర్ పేట – 2 డిపో మేనేజర్ గారు తమ లేఖ నెం.M1/793(06/2024 GVPT-II, తేది.23-10-2024న వారు కృష్ణలంక పరిధిలో కొత్తగా అధునాతనమైన హంగులతో బస్స్ స్టాండ్ నిర్మించియున్నారని, కావున పాత బస్టాండ్ పరిధిలో గల షెడ్డులను పూర్తిగా తొలగించబడినవని, మరియు సదరు 15 అస్సెస్మెంట్లుకు చెల్లించవలసిన అసలు మరియు వడ్డీని రద్దు పరచవలసినదిగా కోరినారు మరియు సదరు 15 అస్సెస్మెంట్ల పై గల అసలు మరియు వడ్డి ఈ క్రింద విధముగా కలదు.

| Sl. No | R Ward No | Asst.No | Name | Door No | Period | Balance | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | Principle Amount | Penalty | Total due |
| 1 | 21A | 1073085472 | A.P.S.R.T.CORPORATION | 27-39-16 | 2010-2011-2 to 2024-2025-2 | 26,02,241 | 34,82,145 | 60,84,386 |
| 2 | 21A | 1073086238 | A.PS.R.T.C. FRUIT SHOP | 27-1-1/15 | 1990-1991-2 to 2000-2001-2 | 1,02,655 | 3,31,452 | 4,34,107 |
| 3 | 21A | 1073086247 | APSRTC.CANTEEN | 27-1-1/24 | 1990-1991-2 to 2000-2001-2 | 79,483 | 2,57,256 | 3,36,739 |
| 4 | 21A | 1073086227 | A.P.SR.T.C. DIESEL SHED | 27-1-1/4 | 2009-2010-1 to 2024-2025-2 | 92,581 | 1,35,875 | 2,28,456 |
| 5 | 21A | 1073086230 | A.P.S.R.T.C. CYCLE STAND | 27-1-1/7 | 1990-1991-2 to 2024-2025-2 | 79,041 | 2,12,658 | 2,91,699 |
| 6 | 21A | 1073086240 | A.PS.R.T.C. FANCY SHOP | 27-1-1/17 | 1990-1991-2 to 2000-2001-2 | 46,915 | 1,51,794 | 1,98,709 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 7 | 21A | 1073086237 | A.P.S.R.T.C. PAN SHOP | 27-1-1/14 | 1990-1991-2 to 2000-2001-2 | 44,663 | 1,44,990 | 1,89,653 |
| 8 | 21A | 1073086239 | A.PS.R.T.C. SWEET SHOP | 27-1-1/16 | 1990-1991-2 to 2000-2001-2 | 39,617 | 1,28,628 | 1,68,245 |
| 9 | 21A | 1073086246 | APSRTC.CLOC K ROOM | 27-1-1/23 | 1990-1991-2 to 2000-2001-2 | 37,739 | 1,21,824 | 1,59,563 |
| 10 | 21A | 1073086236 | A.P.S.R.T.C. SWEET SHOP | 27-1-1/1 | 1990-1991-2 to 2000-2001-2 | 35,651 | 1,15,020 | 1,50,671 |
| 11 | 21A | 1073086244 | APSRTC.BEKA RY SHOP | 27-1-1/21 | 1990-1991-2 to 2000-2001-2 | 35,651 | 1,15,020 | 1,50,671 |
| 12 | 21A | 1073086242 | A.P.S.R.T.C TOYS BUSINESS | 27-1-1/19 | 1990-1991-2 to 2000-2001-2 | 16,879 | 54,432 | 71,311 |
| 13 | 21A | 1073086245 | APSRTC.DUR GA PARLAR | 27-1-1/22 | 1990-1991-2 to 2000-2001-2 | 15,001 | 47,628 | 62,629 |
| 14 | 21A | 1073086241 | A.P.S.R.T.C. L.AGENCIES | 27-1-1/18 | 1990-1991-2 to 2000-2001-2 | 11,434 | 37,422 | 48,856 |
| 15 | 21A | 1073086243 | APSRTC.CHAP PAL SHOP | 27-1-1/20 | 1990-1991-2 to 2000-2001-2 | 7,493 | 23,814 | 31,307 |
| | | | | | **TOTAL** | **32,47,044** | **53,59,958** | **86,07,002** |

ప్రస్తుతం G.O.M.s.No.198, తేది. 24-11-2020 ప్రకారం రెంటల్ వాల్యూ సిస్టం నుండి క్యాపిటల్ వాల్యూ సిస్టంకు మార్పుచేయుటకు ఆఫీసు రికార్డుల నందు డేటా ప్యూరిఫికేషన్ చేసుకొనవలసినదిగా CDMA వారు సూచించినందున ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పోరేషన్ యాక్ట్ సెక్షన్ 281 ప్రకారము కమీషనర్ గారు, తమ అభిప్రాయముతో వసూలుకు సాధ్యము కాని పన్ను బకాయిలు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో రద్దు పరచవచ్చును.

కావున పైన ఉదహరించిన 15 అస్సెస్మెంట్లకు 1990 /1 సం. నుండి 2000 -2001 /2 సం. వరకు A.P.S.R.T.C వారు చెల్లించిన మొత్తము అసలు రూ. 32,47,044/- దీని మీద విధించిన వడ్డీ రూ.53,59,958/- వెరసి మొత్తమును రూ.86,07,002/- రద్దు పరచుటకు మరియు 15 అస్సెస్ మెంట్లు (write off) చేయుటకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచబడిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(RC.AC2/A6-120296/2020)

52/183- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సర్కిల్-2, వార్డు నెం.21 నందు గల శ్రీయుత డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వారి ఇంటెలిజిన్స్ కార్యాలయమునకు G.O.Ms.No.35 MA&UD Dept, dt.29-02-2024 ప్రకారం, ది.31.03.2024కి ముందు పూర్తి అసలు మొత్తాన్ని ఒకేసారి చెల్లించినట్లయితే ప్రభుత్వం వడ్డీని మాఫీ చేసిందని, దీని ప్రకారం, వడ్డీ మాఫీని పొంది, ది.01.04.2015 నుండి ది.31.03.2024 వరకు చెల్లించాల్సిన రూ.4,70,292/- అసలు మొత్తాన్ని చెల్లించవలసిందిగా తెలియజేస్తూ విజయవాడ నగరపాలక సంస్థ వారు D.O లెటర్ AC2-A5-107935/2022, ది.06-03-2024న (ప్రాంతీయ ఇంటెలిజిన్స్) డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయము వారికి తెలియజేయడమైనది.

అస్సెస్ మెంట్ నెం.1073091787నకు సంబంధించిన ఆస్థి పన్ను బకాయిలు చెల్లించు విషయములో విజయవాడలోని అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఇంటెలిజెన్స్ డిపార్ట్ మెంట్, A.P. వారు ది.02-07-2024న రాసిన లేఖ ద్వారా, బ్యాంక్ ఖాతా నెంబర్ 10442742934, తేది.22-03-2024కి ఆన్‌లైన్ చెల్లింపు ద్వారా రూ.4,70,292/- ఆస్తి పన్ను చెల్లించియున్నామని మరియు సదరు అస్సెస్స్ మెంట్ నకు సంబంధించిన ఎంట్రీలు చేయమని అభ్యర్థించారు. సదరు చెల్లింపు మొత్తము విజయవాడ నగరపాలక సంస్థ వారి ఖాతాకు ది. 22-03-2024న జమ అయినట్లు అకౌంట్స్ విభాగము వారు నిర్ధారించినారు.

ఇంటెలిజిన్స్ కార్యాలయము వారు నిర్ధారించిన గడువు లోపల అసలు మొత్తం చెల్లించియున్నారు కానీ చెల్లింపు జరిపిన విషయము ఆలస్యముగా తెలియచేసినారు. ది.31.03.2024కి ముందు విజయవాడ నగరపాలక సంస్థ వారికి తెలియజేసియుండలేదు. అందువలన సదరు చెల్లింపు VMC వారి ఖాతాలో జమ అయినప్పటికీ ERP Module నందు సకాలములో పోస్టింగ్ చేయబడియుండలేదు. అందువలన సదరు అస్సెస్స్ మెంట్ నెంబర్

యొక్క ఆస్తికి ప్రస్తుతము ఆస్తి పన్ను బకాయిల మొత్తము రూ.10,14,059/- (అసలు రూ. 4,70,292/- మరియు వడ్డీ రూ. 5,43,767/-) ది.01-04-2014 నుండి 31-03-2024 వరకు బకాయి ఉన్నట్లుగా చూపబడుతున్నది.

అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఇంటెలిజెన్స్ డిపార్ట్ మెంట్, A.P. వారు అస్సెస్స్ మెంట్ నెంబర్ 1073091787నకు ది.01.04.2014 నుండి 31.03.2024 వరకు ఉన్న ఆస్తి పన్ను బకాయిలు అసలు రూ.4,70,292/- మొత్తమును VMC వారి ఖాతాకు సకాలంలో జమ చేసినందున, వారు G.O.Ms.No. 35 MA&UD Dept, dt.29-02-2024 ప్రకారం సదరు అస్సెస్స్ మెంట్ నకు గల వడ్డీ మొత్తము మాఫీ చేయుటకు అర్హులు.

అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఇంటెలిజెన్స్ డిపార్ట్ మెంట్, A.P. వారు అస్సెస్స్ మెంట్ నెంబర్ 1073091787నకు సంబంధించిన వడ్డీ మొత్తము మాఫీ చేయు విషయములో A.P. మున్సిపల్ కార్పోరేషన్ చట్టం 1955లోని సెక్షన్ 281 ప్రకారం, కమీషనర్, స్టాండింగ్ కమిటీ వారి ఆమోదంతో, వసూలుకు సాధ్యము కాని ఏదైనా మొత్తాన్ని రద్దు చేయవచ్చును.

కావున 1073091787కు సంబంధించి ది.01-04-2014 నుండి ది.31-03-2024 వరకు నమోదు అయి వున్న వడ్డీ మొత్తము రూ.5,43,767/-ను రద్దు చేయడానికి స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచబడిన ఆఫీసు సూచనను చదవటమైనది.
(Rc.A.C-2/A5/107935/2022)

53/184- విజయవాడ నగరపాలక సంస్థ నందు సర్కిల్-II వివిధ సచివాలయ పరిధిలలో రోడ్లు వెడల్పు చేసినప్పుడు, ఫ్లై ఓవర్లు కట్టినప్పుడు తొలగించిన ఇండ్ల అసెస్మెంట్లు, డబుల్ అసెస్మెంట్లు అనగా ఖాళీ స్థలము పన్ను రద్దు పరచకుండా ఇంటి పన్ను విధించుట, ఇంటి పన్ను రద్దు పరచకుండా ఖాళీ స్థలము పన్ను విధించుట మరియు అసెస్మెంటు నెంబర్ ఉండగా అదే ఇంటికి వేరే అసెస్మెంట్ నెంబర్ తో పన్ను విధించుట మరియు "0" ప్లింత్ ఏరియా అసెస్మెంట్లు నగరపాలక సంస్థ పన్నుల డేటా బేస్ నందు చాలా కాలము నుండి వసూలు కాకుండా ఉన్నవి. ప్రస్తుతము G.O.Ms.No.198, తేది.24-11-2020 ప్రకారం రెంటల్ వాల్యూ సిస్టం నుండి కాపిటల్ వాల్యూ సిస్టం కు మార్పు చేయుటకు గాను ఆఫీసు రికార్డుల నందు డేటా ప్యూరిఫికేషన్ చేసుకొనవలసినదిగా CDMA వారు సూచించినందున ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ యాక్ట్ సెక్షన్ 281 ప్రకారం కమీషనర్ గారు, తమ అభిప్రాయముతో వసూలుకు సాధ్యము కాని పన్ను బకాయిలు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో రద్దు పరచవచ్చును. జాబితా జత పరచటమైనది. కావున వసూలు సాధ్యము కాని తొలగించబడిన ఇండ్ల తాలూకా అసెస్మెంట్లు ఈ దిగువ చూపిన విధముగా పన్ను బకాయిలు రద్దు పరచవలసియున్నది.

| Sl No. | RI No. | Double Assts | | VLT to HT | | Removed | | Zero Plinth Area | | Total | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | No .of Assts | Demand Due | No. of Assts | Demand Due | No. of Assts | Demand Due | No. of Assts | Demand Due | Total No. of Assts | Total Demand Due |
| 1 | 5 | 5 | 2317961 | 0 | 0 | 5 | 3299796 | 0 | 0 | 10 | 5617757 |
| 2 | 6 | 49 | 558689 | 3 | 1649873 | 263 | 5130476 | 0 | 0 | 315 | 7339038 |
| 3 | 8 | 10 | 696279 | 32 | 3438381 | 70 | 877923 | 0 | 0 | 112 | 5012583 |
| 4 | 13 | 28 | 628540 | 15 | 561507 | 43 | 262457 | 2 | 25441 | 88 | 1477945 |
| **TOTAL** | | **92** | **4201469** | **50** | **5649761** | **381** | **9570652** | **2** | **25441** | **525** | **19447323** |

కావున వసూలుకు సాధ్యము కాని డబుల్ అసెస్మెంట్లు-92, రూ.42,01,469/-, VLT to HT అసెస్మెంట్లు-50, రూ.56,49,761/-, తొలగించబడిన ఇండ్ల తాలూకా అసెస్మెంట్లు-381, రూ.95,70,652/- మరియు "0" ప్లింత్ ఏరియా అసెస్మెంట్లు-2, రూ.25,441/- వెరసి మొత్తము అసెస్మెంట్లు – 525 యొక్క డిమాండ్ రూ.1,94,47,323/- రద్దు పరచవచ్చును. సదరు డిమాండ్ రూ.1,94,47,323/- రద్దు పరుచుటకు మరియు సదరు అసెస్మెంట్లను డిమాండ్ నుండి తొలగించుటకు గాను స్టాండింగ్ కమిటీ వారి నిర్ణయము కొరకు ఉంచడమైనది.
(Rc.A8-115828/2021)

